www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

రంగారెడ్డి। 04, మే 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 345, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS

## 400 సీట్ల వెనక
# భారీ కుట్ర...

- పదేళ్లుగా మోడీ చేసిందేమీ లేదు
- విభజన హామీలు తుంగలో తొక్కారు
- బయ్యారం ఉక్కు, కోచ్ ఫ్యాక్టరీ తరలింపు
- బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్ల రద్దు
- కులగణన చేపట్టకుండా చేయడంలో ఆంతర్యమిదే
- లక్షల కోట్ల నిధులు గుజరాత్‌కు తరలింపు
- రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి
- ధర్మపురి సభలో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



**ధర్మపురి,మే3(వెలుతురు):** పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. ధర్మపురిలో జరిగిన జనజాతర సభలో మిగతా..2లో



## పాంచ్ న్యాయ్
# - పచ్చీస్ గ్యారంటీస్

- తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల
- విభజన హామీల అమలుకు కృషి
- ఏపీలో కలిసిన ఐదు మండలాలు వెనక్కి
- మేడారం జాతరకు జాతీయహోదా కల్పన
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా
- యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం
- గాంధీభవన్‌లో విడుదల చేసిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,మే3(వెలుతురు):** అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలతో పాటు బోలెడన్ని హామీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ తాజాగా లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రత్యేకంగా ఓ మేనిఫెస్టో రిలీజ్ చేసింది జాతీయ కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీస్ పేరుతో ఓ మేనిఫెస్టో విడుదల చేసింది. దీన్ని తుక్కుగూడలో జరిగిన సభలో తెలుగులోనూ విడుదల చేశారు. అయితే తెలంగాణకు ఏమి చేస్తారో ప్రత్యేకంగా మేనిఫెస్టో విడుదల చేయాలనుకున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏమేమి చేస్తామో వివరిస్తూ.. మేనిఫెస్టోను సిద్ధం చేసి.. విడుదల చేశారు. తెలంగాణ ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీల పేరుతో దీన్ని రూపొందించారు. మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ విడుదల చేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో 23 అంశాలు చేర్చినట్లు చెప్పారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే విభజన చట్టం హామీలు అమలు చేస్తామన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యువత కోసం వివిధ యూనివర్సిటీలు తెస్తామన్నారు. మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పారు. సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారు. ఏపీలో కలిపిన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం చేస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కల్పిస్తామని తెలిపారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు పెంచుతామని చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు.. ప్రతి గడపకు మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలని సూచించారు. మిగతా..2లో

## నా బస్సు యాత్రతో కాంగ్రెస్,బిజెపి నేతల్లో వణుకు

- అందుకే ఇద్దరు ఒక్కటై నాపై నిషేధం విధించారు
- సమస్యలపై నిలదీస్తుంటే నీళ్లు నములుతున్నారు
- అమిత్ షా ప్రచారాలపై ఈసీ ఎందుకు ఆంక్షలు పెట్టదు
- రామగుండం నుంచి బస్సుయాత్ర ప్రారంభించిన కెసిఆర్




**రామగుండం,మే3(వెలుతురు):** నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరిం చాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామ గుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ మిగతా..2లో

## ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక రద్దు

- బిఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ
- ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు
- 50వేల జరిమానా కూడా విధింపు

**హైదరాబాద్,మే3(వెలుతురు):** భారత రాష్ట్ర సమితికి వరుసగా కష్టాలు కొనసాగుతున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ దండె విఠల్ పై అనర్హతా వేటు పడింది. భారాస ఎమ్మెల్సీ దండె





విఠల్ ఎన్నికపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించింది. కాంగ్రెస్ నేత పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపి విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు రూ.50 వేల జరిమానా విధించింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి భారాస ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే, తాను నామినేషన్ ఉపసంహరించు కోలేదని, తన మిగతా..2లో



## ఓటుకు నోటు కేసు
# విచారణ వాయిదా

- జూలై చివరి వారానికి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,మే3(వెలుతురు):** సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలన్న పిటిషన్‌పై కౌంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ఫైల్ చేయలేదు. గత విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకి నోటు కేసు విచారణ మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి మిగతా..2లో

## సీఎం రేవంత్ సవాల్ స్వీకరిస్తున్నా

- ఆరు గ్యారెంటీలు..రుణమాఫీ చేయాల్సిందే
- అప్పుడే రాజీనామాతో సిద్ధంగా ఉంటా
- సిద్దిపేటలో సీఎం రేవంత్‌కు సన్మానం చేస్తా
- సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,మే3(వెలుతురు):** సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు.



పంద్రాగస్టులోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.కాంగ్రెస్ బాండ్ పేపర్ బౌన్స్ మిగతా..2లో

## ఎమ్మెల్సీగా అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న నామినేషన్



- భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్
- కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరుల హాజరు
- ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న

**నల్లగొండ,మే3(వెలుతురు):** జర్నలిస్ట్, కాంగ్రెస్ యువనేత తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను, తన కుటుంబం పేరిట ఉన్న మొత్తం ఆస్తిని రాష్ట్ర ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చి సంచలనానికి తెరలేపారు. నల్ల గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సంద ర్భంగా తీన్మార్ మల్లన్న ఈ నిర్ణయం తీసు కున్నారు. తనకున్న రూ. 1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రకటించారు. మిగతా..2లో

## రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే... చెప్పుతో ఉరికించి కొట్టండి

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- ఫోన్ ట్యాపింగ్ పైసలతో మీ ఓట్లను కొనాలనుకుంటున్నరు
- పొరపాటున పైసలు తీసుకుంటే... మీకు నోటీసులొచ్చే ప్రమాదం
- 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుంటే పోరాడేది నేనే
- 300 సీట్లకు మించి పోటీ చేయని కాంగ్రెస్‌కు అధికారం ఎట్లా సాధ్యం?
- కాంగ్రెస్‌కు ఓట్లేస్తే మూసీలో వేసినట్లే
- కరీంనగర్‌లో ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండి
- మీకు అండగా నిలిచేదెవరో ఆలోచించండి
- మీరు తయారు చేసిన బిడ్డగా మీ ముందుకొస్తున్న
- 13న జరిగే ఎన్నికల్లో పువ్వు గుర్తుపై ఓటేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ బాక్సులను బద్దలు కొట్టండి
- హుజూరాబాద్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్



**హుజూరాబాద్ వెలుతురు మే 03:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పే వాళ్లను చెప్పు, చీపుర్లతో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ పైసలతో కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లను కొనాలను కుంటున్నారని చెప్పారు. పొరపాటున ఆ పైసలు తీసుకుంటే... మీకు నోటీసులు వచ్చే ప్రమాదముందని ప్రజలను మిగతా..2లో

## రాయబరేలి, అమేఠీలలో
# కాంగ్రెస్ నామినేషన్లు

- రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ దాఖలు
- హాజరైన సోనియా, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే
- అమేఠీలో నామినేషన్ వేసిన కిషన్ లాలా శర్మ

**లక్నో,మే3(వెలుతురు):** రాయబరేలి, అమేఠీ అభ్యర్థులను ప్రకటించడం ఆలస్యం..ఆ ఇద్దరు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. రాయబరేలిలో రాహుల్ నామినేసన్ వేయగా అగ్రనేతలు తరలివచ్చారు. తల్లి సోనియా వెంటరాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎంపిక చేయగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాహుల్ వెంట సోనియా గాంధీ, సోదరి మిగతా..2లో



## రాహుల్ నామినేషన్‌కు హాజరైన రేవంత్

**లక్నో,మే3(వెలుతురు):** సిఎం రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలీకి వెళ్లారు. శుక్రవారం రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐ సిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కలిసి ముఖ్యమంత్రి రాయ్‌బరేలీకి వెళ్లారు. సోనియాగాంధీ ఇటీవల రాజ్యసభ ఎంపిగా ఎంపికవ్వగా ఆమె పోటీ చేసే స్థానం రాయ్ బరేలీ నుంచి రాహుల్ గాంధీ బరిలో నిలుస్తున్నారు.

## ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

**మొదటి పేజీ తరువాయి..**

జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.

## నా బస్సు యాత్రతో కాంగ్రెస్,బిజెపి నేతల్లో వణుకు

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడుతున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని కేసీఆర్ తెలిపారు. నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి.ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2 గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లాడుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుడ్లు పీకి గోలీలు ఆడుతాం, పండ వెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ

**మొదటి పేజీ తరువాయి..**

సంతకాలు ఫోర్జరీ చేశారని పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అప్పట్లోనే హైకోర్టును ఆశ్రయించారు. విఠల్ ఎన్నిక చెల్లదంటూ ప్రకటించాలని కోర్టును కోరారు. ఫోర్జరీని తేల్చేందుకు పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరికీ పంపించాలని కోరారు. అనంతరం దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించింది.ఆదిలాబాద్ స్థానిక సంస్థల స్థానం నుంచి దండె విఠల్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక చెల్లదని కాంగ్రెస్ నేత పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు దండె విఠల్ ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చింది. 2021లో ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. అప్పుడు బీఆర్ఎస్ అధికారిక అభ్యర్థిగా కేసీఆర్ దండె విఠల్ ను ఖరారు చేశారు. ఈ పేరుతో విబేధించిన అప్పటి బీఆర్ఎస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామనేషన్ల ఉపసంహరణ సమయంలో ఆయన పేరుతో ఉపసంహరణ దరఖాస్తు వచ్చిందని చెప్పి.. ఆయన నామినేషన్ పత్రాలను ఉపసంహరించేశారు రిటర్నింగ్ అధికారి. కానీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తాను నామినేషన్ ఉపసంహరించుకోలేదని తన సంతకం ఫోర్జరీ చేసి.. ఉపసంహరించినట్లుగా ప్రకటించారని కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘంగా విచారణ జరిపిన న్యాయస్థానం .. నామినేషన్ ఉపసంహరణ పత్రాలపై సంతకం పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిది కాదని తేల్చి.. ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చింది. 2021 ఎమ్మెల్సీ ఎన్నికల్లో దండె విఠల్ ఏకపక్ష విజయం సాధించారు. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి 667 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.మొత్తం ఓట్లలో దండే విఠల్ 742 ఓట్లశాతం తెచ్చుకున్నారు. ఆదిలాబాద్ లో మొత్తం ఓట్లు 860. అందులో చెల్లిన ఓట్లు 810, చెల్లని ఓట్లు 45 ఉన్నాయి. స్వతంత్ర అభ్యర్థి పెందూరి పుష్పరాణి 75 ఓట్లకే పరిమితమయ్యారు. పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణతో అసలు వివాదం ప్రారంభమయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన గెలిచిన ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయడంతో వారి స్థానంలో ఎన్నికలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఇప్పటికే పూర్తయింది. కోడ్ కారణగా కౌంటింగ్ వాయిదా పడింది. వరంగల్, నల్లగొండష ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి నోటిఫికేషన్ వచ్చింది. రెండో తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదు.

## పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీస్

**మొదటి పేజీ తరువాయి..**

ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల క్రమంలో.. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హామీలు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయనున్నట్లు మేనిఫెస్టోలో స్పష్టం చేసింది. ఇందులో హైదరాబాద్ -టూ- బెంగళూరు ఐటీ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ముఖ్యమైనది. రాష్ట్ర అవసరాలు ఆలోచించి మరీ మేనిఫెస్టో తయారుచేశామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పారు. ఈ మేనిఫెస్టోను యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం జరిగేలా రూపొందించి నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అన్నివర్గాలతో మాట్లాడి మేనిఫెస్టో తయారు చేశామని వెల్లడించారు. పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారంటీలో భాగంగా మేనిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిందిని.. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం జాతరకు జాతీయ హోదా, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐటీఐఆర్ ప్రాజెక్టు ప్రారంభం, భద్రాచలం వద్ద ఏపీలో విలీనమైన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం వంటి హామీలు ఉన్నాయి. అలాగే 4 సైనిక పాఠశాలలు ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు, కేంద్ర నిధులు నేరుగా స్థానిక సంస్థలకు అందేలా చూడటం, సౌరశక్తి ఉత్పత్తి ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు.విభజన హామీలకు మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరుపుతామని ప్రకటించారు.

రాష్ట్రంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైను ఏర్పాటు, రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు వంటి హామీ?లను ఇచ్చారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అజారుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, చిన్నారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

# 400 సీట్ల వెనక భారీ కుట్ర...

**మొదటి పేజీ తరువాయి..**

సిఎం మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్దాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్ల ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం మీకు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు.

భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది‘ అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ పైనా విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని అన్నారు. ఆయన, ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పోరేషన్, మంచిర్యాలలో మల్టీస్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని అన్నారు. స్పీకర్ పదవికే శ్రీపాద రావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్‌కు ఓటు అడిగే నైతక హక్కు లేదని ఆరోపించారు.

## రాయబరేలి, అమేఠీలలో కాంగ్రెస్ నామినేషన్లు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాబర్ట్ వాద్రా ఉన్నారు. సోనియా గాంధీ రాజ్యసభకు ఎంపిక కావడంతో రాయ్ బరేలీ నుంచి ఈ సారి రాహుల్ పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీ నుంచి దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ పోటీకి దింపింది. అయితే ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఆమె ఎందుకనో దూరంగా ఉన్నారు. మరోవైపు అమెథీ నుంచి కిశోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. ఈ రెండు స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లకు శుక్రవారం చివరితేదీ కావడంతో రాహుల్ నామినేషన్ వేశారు. వయోనాడ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్ మరోసారి అక్కడి నుంచే పోటీచేశారు. ఏప్రిల్ 26న అక్కడ పోలింగ్ పూర్తయ్యింది. ఇకపోతే చాలకాలం తరవాత గాంధీయేతరులకు అమేథీలో టిక్కెట్ ఇచ్చారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేఠీ రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేఠీ, రాయ్ బరేలీ నుంచి రాహుల్, ప్రియాంక గాంధీలు బరిలో దిగుతారంటూ నిన్న మొన్నటి వరకు ఊహాగానాలు ఊపందుకొన్నాయి. ఇంకా చెప్పాలంటే.. గాంధీ కుటుంబానికి ఈ రెండు లోక్‌సభ స్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరు బరిలో దిగుతున్నారంటూ... అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ఓ ప్రచారం జోరుగా సాగింది. ఈక్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీ 'అభ్యర్థుల' ఎంపికపై పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ బుధవారం ప్రకటించారు. ఆ యా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక 24 లేదా 30 గంటల్లో తెలుతుందని ఈ సంధ్భంగా ఆయన స్పష్టం చేశారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిషోరీ లాల్ శర్మను అమేఠీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయ్‌బరేలీ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయనున్నారని ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. లోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీ ఎంపీ అభ్యర్థిగా గాంధీ కుటుంబంలోని వ్యక్తిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ అగ్రనేతలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేఠీ నుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషయం గాంధీ కుటుంబానికి అర్థమైందని అంటు న్నారు. అందుకే వారు మరో స్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో గాంధీ కుటుంబంలోని వారిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో.. ఎన్నికల ముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబం అర్థమైందని బీజేపీ నేతలు ఆరోపణలు సంధిస్తున్నారు.

ఇక అమేఠీ నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే.. 2019లో ఇదే స్థానం నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ... స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

### మే 6 నుంచి 25 వరకు తొలిదశ రిజిస్ట్రేషన్

**హైదరాబాద్,మే3(వెలుతురు):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం 'డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ' (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. మే 6 నుంచి 25 వరకు మొదటి ఫేజ్ రిజిస్ట్రేషన్ ఉండనుంది. రూ.200 రుసుంతో రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. మే 15 నుంచి 27 వరకు 'దోస్త్' వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. జూన్ 3న మొదటి దశ సీట్ల కేటాయింపు.. జూన్ 4 నుంచి 10 లోపు సెల్ఫ్ రిపోర్టుకు అవకాశం కల్పించారు. రూ.400 రుసుంతో జూన్ 4 నుంచి 13 వరకు సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ నిర్వహించనున్నారు. జూన్ 4 నుంచి 14 వరకు సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు ఉంటాయి. జూన్ 18న రెండో దశ సీట్ల కేటాయింపు జరుగుతుంది. జూన్ 19 నుంచి 24 వరకు సెల్ఫ్ రిపోర్టుకు అవకాశం కల్పించారు.

జూన్ 19 నుంచి 25 వరకు 'దోస్త్' మూడో దశ రిజిస్ట్రేషన్ ఉండనుంది. రూ.400 రుసుంతో మూడో విడత రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. జూన్ 19 నుంచి 25 వరకు మూడో దశ వెబ్ ఆప్షన్లు ఉంటాయి. జూన్ 29న మూడో దశ సీట్ల కేటాయింపు జరుగుతుంది. జులై 8 నుంచి డిగ్రీ కళాశాలల తరగతులు ప్రారంభమవుతాయి.

## సిఎం రేవంత్ సవాల్ స్వీకరిస్తున్నా

**మొదటి పేజీ తరువాయి..**

అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ వద్ద ఇద్దరి రాజీనామాలు ఉంచుదాం. రేవంత్ రెడ్డి రాజీనామా లేఖ ఇచ్చిన 10 నిమిషాల్లోనే తన రాజీనామా లేఖ పంపిస్తాను. స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖ అందజేస్తాను. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుంటాను. ఆ తర్వాత సిద్దిపేటకు రేవంత్ రెడ్డిని పిలిపించి శాలువాతో సన్మానం చేస్తానని పేర్కొన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ గడువు దాటిపోయినా పత్తా లేదన్నారు. ఇప్పుడేమో పంద్రాగస్టు లోగా చేస్తామని చెబుతున్నారు. పదవుల కోసం చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాష్ట్రాన్ని తెచ్చింది సిద్ధిపేటనే.. తెలంగాణ రావడానికి కేసీఆరే కారణం. తెలంగాణకు, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధం.. ఇది ప్రజలందరికీ తెలుసు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ తెచ్చిందే సిద్ధిపేట .. సిద్ధిపేట లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. అభివృద్ధి అంతా మెదక్ లోనే జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి...ఇపుడు సిద్ధిపేటకు బీఆర్ఎస్ చేసిందేమి లేదంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడంటే సిద్ధిపేట పుణ్యమేనని చెప్పారు. తన చాలెంజ్ ను సీఎం రేవంత్ ఇప్పటికీ స్వీకరించలేదన్నారు. ఆరుగ్యారంటీలు అమలు చేస్తే రాజీనామా చేయడానికి సిద్ధమని మరోసారి చెప్పారు. పదవుల కోసం విలువలు లేని రాజకీయాలు చేయనన్నారు .తన పదవి కంటే ప్రజల మేలే ముఖ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాడు బాండ్ పేపర్లు, ఇపుడు గాడ్ ప్రామిస్ లు చేస్తున్నారని చెప్పారు. ఒకరు దేవున్ని చూయించి మరొకరు దేవునిపై ఒట్టేసి ఓట్లడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందన్నారు హరీశ్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములు విలువ బాగా పడిపోయాయని.. రాష్ట్రం దివాల తీసిందని ముఖ్యమంత్రి అనడంతో పెట్టుబడులు రాకుండా పోయాయన్నారు. దీంతో రాష్ట్ర ఆదాయం పడిపోయిం దన్నారు.

## ఎమ్మెల్సీగా అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న నామినేషన్

**మొదటి పేజీ తరువాయి..**

గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న చెప్పిన పని చేసి చూపించారు. తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) శుక్రవారం నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఏ రాజకీయ నాయకుడు చేయని పని చేసి చూపించారు. తాను రాజకీయాల్లోకి అడుగుపెడితే తన పేరిట, కుటుంబం పేరు మీదున్న ఆస్తులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చి, పాలిటిక్స్‌లోకి వస్తానని గతంలో తీన్మార్ మల్లన్న ప్రకటించారు. శుక్రవారం ఎమ్మెల్సీగా నామినేషన్ వేసే సమయంలో తమ కుటుంబం మొత్తం ఆస్తులను బాండ్ పేపర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. తనపై గతంలో ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఆఫీసుపై దాడులు జరిగినా వెనకడుకు వేయని తత్వం తీన్మార్ మల్లన్నది. తాను మాటల మనిషి కాదని, చేతల మనిషినని నిరూపిస్తూ.. గతంలో ఇచ్చిన మాట మేరకు తన కుటుంబం మొత్తం ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చారు. తన ఆస్తి పత్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్న తీన్మార్ మల్లన్న.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టైమ్ ఇస్తే పత్రాలు సమర్పిస్తానని తెలిపారు. పారదర్శకంగా రాజకీయాలు చేయాలని భావించి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. కానీ తీన్మార్ మల్లన్న, మరోవైపు ప్రొఫెసర్ కోదండరామ్ ఓట్లు చీల్చారు. కానీ చివరికి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,49,005 ఓట్లు రాగా, గెలిచిన అభ్యర్థి పల్లాకు 1,61,811 ఓట్లు పోలయ్యాయి. సొంతంగా బరిలోకి దిగినా తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్స్ భారీగానే ఓట్లు వేశారు. కానీ ఏ పార్టీ సపోర్ట్ లేకపోవడంతో కేవలం 3 శాతం ఓట్ల తేడాతో చింతపండు నవీన్ ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిచెందారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ లో చేరారు. కేసీఆర్ ఓటమి కోసం గతంలో పోరాటం చేసిన ఆయనకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఛాన్స్ ఇచ్చింది. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో తీన్మార్ మల్లన్న బరిలోకి దిగుతున్నారు.

# రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే... చెప్పుతో ఉరికించి కొట్టండి

మొదటి పేజీ తరువాయి..

హెచ్చరించారు. 300 సీట్లకు మించి పోటీ చేయని కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారంలో ఎట్లా సాధ్యమని ప్రశ్నించిన బండి సంజయ్ ఆ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లేనని చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూరాబాద్ లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ కు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి తదితరులు హాజరైన ఈ సభలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు.. మే 13న పువ్వు గుర్తుపై ఓటేస్తే... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బాక్సులు బద్దలు కావాలే... కాంగ్రెస్ నన్ను ఓడగొట్టడానికి బి.సంజయ్ అనే వ్యక్తిని బరిలో దింపి కాలీ ఫ్లవర్ గుర్తు ఇప్పిస్తామని మాయ మాటలతో మభ్యపెట్టింది... కాంగ్రెస్ నేతలకు బుద్ధి లేదు... నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ఇట్లాంటి లుచ్చా పనులు చేస్తున్నారు. అందుకే వాళ్లను కాంగ్రెసోళ్లు అంటున్నం.



బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్. ఎన్నడైనా మీ వద్దకొచ్చారా? ఆయన ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ నుండి వరంగల్ రోడ్డును ఎందుకు విస్తరించలే? నేనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వద్దకు పోయి రోడ్డు మరమ్మతుల కోసం నిధులు తేవడమే కాకుండా రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.2 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చి ప్రధానితో పనులు ప్రారంభింపజేసిన. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్డు విస్తరణ పనులకు నేనే నిధులు తెచ్చిన. కాంగ్రెస్ అభ్యర్థిని ఆ పార్టీ కార్యకర్తలే ఎవరైనా గుర్తు పడతారా? అసలు ఆయన లోకలా? నాన్ లోకలా? కూడా ఎవరికీ తెల్వదు. ఫోన్ ట్యాపింగ్ డబ్బులతో టిక్కెట్ తెచ్చుకుని ఆ పైసలతోనే పంచి గెలవాలని చూస్తున్నరు. పొరపాటున ఆ పైసలు తీసుకుంటే మీరు ఇబ్బందుల్లో పడతారు. ఎందుకంటే ఆ ఫోన్ ట్యాపింగ్ చేసినోడు అమెరికాకు పారిపోయిండు. రేపు విచారణ జరిపితే... మీకు కూడా నోటీసులు వస్తాయి... మీరు కూడా జైలుకు పోక తప్పదు.. జాగ్రత్త.

బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను రూ.12 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చిన. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏ విధంగా పోరాడనో మీకు తెలుసు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికుల పక్షాన ఎట్లా కొట్లాడానో మీకు తెలుసు. 150 రోజులు పాదయాత్ర చేసిన. బండి సంజయ్ కు ఓటేస్తే మీ ఓటుకు విలువ తెచ్చిన. బయటవాళ్లంతా కరీంనగర్ ప్రజలు కన్పిస్తే శభాష్ అనేలా పోరాటాలు చేసిన.

రేవంత్ రెడ్డి మాట్లాడితే బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని అడుగుతున్నడు. బండి సంజయ్ ఏం చేసిండని అంటున్నడు.. ఆయనకు తెల్వదేమో. రాష్ట్రానికి కేంద్రం 10 లక్షల కోట్లకు పైగా నిధులు ఇచ్చింది.

నేనడుగుతున్నా... జమ్మికుంటకు వచ్చి ప్రధానిని తిట్టినవ్. నన్ను కూడా గుండు అని తిట్టినవ్. గాడిద గుడ్డు అన్నవ్. నామీద, గాడిద గుడ్డు మీద ఉన్న శ్రద్ధ 6 గ్యారంటీల అమలుపై ఎందుకు మాట్లాడలేదు? వాటిని ఎందుకు అమలు చేయలేదు? ఇవి మాట్లాడకుండా తిట్టడమే పనిగా పెట్టుకుంటే జనం నమ్ముతారా?

రేవంత్ రెడ్డి... గత ఐదేళ్లలో మీ కాంగ్రెస్ నేతలు చేసిన పోరాటాలేమైనా ఉన్నాయా? నేను అన్ని వర్గాల పక్షాన కొట్లాడిన. వందల కేసులు పెట్టినా భయపడలే. జైలుకు పంపినా బెదరలే. మీ కోసం కొట్లాడితే కాంగ్రెస్ కు ఎందుకు ఓటేశారు? వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ను ఏం చేస్తారు? మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానన్నడు. రైతులకు రూ.15 వేలు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తానన్నడు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానన్నడు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కనీస ధరకు కొంటానన్నడు... మరి ఎందుకు వీటిలో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేదు. బోనస్ పేరుతో ఎకరాకు రూ.14 వేలు ఇస్తానని మోసం చేసిండు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని దేవుడి మీద ఒట్టేసి మాయ మాటలు చెబుతున్నడు.. నేను మాట్లాడితే దేవుడితో రాజకీయమంటారు? మరి రేవంత్ చేస్తుందేమిటి?

మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని ఒట్లేయించుకుని మోసం చేసిన రేవంత్ రెడ్డి ఒక్క హామీ అమలు చేయకుండా జనాన్ని మోసం చేసిండు.. ఇప్పుడు మళ్లీ రుణమాఫీ పేరుతో ప్రజలను మోసం చేయబోతున్నడు.. కాంగ్రెస్ చేస్తున్న మోసాలకు బుద్ధి చెప్పండి. రైతులకు ఎరువుల పేరుతో ఎకరాకు రూ.20 వేల చొప్పున సబ్సిడీ ఇస్తుందెవరు? మళ్లీ మోదీ ప్రధాని కాకపోతే రైతులపై పెద్ద ఎత్తున భారం పడుతుంది. సబ్సిడీలన్నీ ఎత్తివేస్తారు. మోదీతో దేశ రక్షణ. ఆపదలో ఆదుకునే వ్యక్తి మోదీ. పేదలను ఆదుకోవాలంటే మళ్లీ ప్రధాని కావాల్సిన అవసరం ఉంది. రేవంత్ రెడ్డికి సీఎం సీటు పోతుందని భయం పట్టుకుంది. ఎంపీ సీట్లు రాకపోతే ఎట్లా అని ఆలోచిస్తున్నడు... ఆ బాధతోనే మోదీని తిడుతున్నడు. మోదీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్దాలు చెబుతున్నడు... ఎవడైనా రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే... చెప్పు, చీపుర్లతో తరిమితరిమి కొట్టండి.....

సిగ్గుండాలే... ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. సిగ్గు లేకుండా మేం మత రిజర్వేషన్లు ఇవ్వలేదని, కుల రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చారని బొంకుతోంది. మేం మళ్లా చెబుతున్నం... రిజర్వేషన్లను కొనసాగించి తీరుతాం... మోదీగారు బతికున్నంత వరకు రిజర్వేషన్లను కొనసాగిస్తామని ప్రకటించారు. మళ్లీ ఎవడైనా రిజర్వేషన్లు రద్దు చేస్తామని అంటే చెప్పు, చీపుర్లతో ఉరికించి ఉరికించి కొడతాం...

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఎట్లా వస్తది? ఆ పార్టీ పోటీ చేసేదే 300 సీట్లు దాటడం లేదు? అధికారం కావాలంటే 275 సీట్లు కావాలే... మరి అధికారం ఎట్లా సాధ్యం? అసలు కాంగ్రెస్ కు ఎవరిని చూసి ఓటేయాలి? ఆ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరు? ప్రజల గురించి ఆలోచించే నాయకుడెవరు? అసలు మీకు అభ్యర్థులే కరువైనరు. ప్రధాని అభ్యర్థే లేరు. మరి ఆ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లే...

కేసీఆర్ పార్టీకి ఏం చూసి ఓటేయాలి? రెండు పార్టీలు కలిసి దేవుడిని హేళన చేస్తూ లబ్ధిపొందాలనుకుంటున్నాయి. నేను బరాబర్ చెబుతున్నా.. రామ మందిరం అయోధ్యలోనే ఉండాలని మేం చెబుతున్నం... మీరు ఆ మాట చెప్పగలరా? ప్రాణ ప్రతిష్టకు పిలిస్తేనే వెళ్లని మీరు రామ భక్తులు ఎట్లా అవుతారు? మేం బరాబర్ హిందూ ధర్మం గురించి మాట్లాడతాం. రాముడి గురించి మాట్లాడతాం. ఎందుకంటే అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం కరసేవ చేసి బలిదానం చేసిన చరిత్ర బీజేపీది. మరి ఆ రెండు పార్టీల్లో ఎవరైనా బలిదానం చేశారా? ఈ దేశాన్ని కాపాడటానికి మేమే బలిదానం కావాలి? 370 ఆర్టికల్ రద్దు కోసం మేమే త్యాగం చేయాలి? పేదల పక్షాన మేమే పోరాటం చేయాలే... మరి మీకెందుకు ఓటేయాలి?

కేసీఆర్ మొన్న ఏం మాట్లాడిండు.. బియ్యంలో పసుపు పోస్తే అక్షింతలైతయా? పులిహోర ప్రసాదం తింటే కడుపు నిండుతదా? అంటున్నడు... కేసీఆర్ కు ఫుల్ బాటిల్ మందు కొడితే తప్ప కడుపు నిండదు.. అందుకే దేవుడి తీర్థ ప్రసాదాలను హేళన చేస్తున్నడు... ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరుతున్నా..

మీకోసం కొట్లాడుతున్నం మేం. నాపై 109 కేసులున్నయ్. ఇప్పటి వరకు 12 సార్లు జైలుకు పోయిన. ఇవన్నీ నా కోసం, కుటుంబం కోసం కాదు.. మీ కోసం కొట్లాడి జైలుకు పోయిన. మా కార్యకర్తలు జీవితాలు త్యాగం చేశారు. కుటుంబాలకు దూరమై మీ కష్టాల్లో పాలు పంచుకున్నరు..

# విప్లవాల గడ్డలో
# కాషాయ వికాసం

**ఉత్తర తెలంగాణ..! ఒకప్పుడు మావోయిస్టుల కోట!**

**ఉద్యమాల పురిటి గడ్డ!**

**ఈ ప్రాంతం పేరు చెప్పగానే జగిత్యాల జైత్రయాత్ర, ఇంద్రవెల్లి గుర్తుకొస్తాయి! కానీ, ఇప్పుడు అక్కడ కొత్త సిద్ధాంతం పురుడు పోసుకుంటోంది.**

**కమ్యూనిజం స్థానంలో కాషాయ దళం చిగురు తొడుగుతోంది! క్రమక్రమంగా బీజేపీ పట్టు**

**బిజెపి ఉత్తర కమలం!**

**ఉత్తర తెలంగాణలో పుంజుకుంటున్న బీజేపీ**



**వెలుతురు హైదరాబాద్ మే 03:**
ఉత్తర తెలంగాణ..! ఒకప్పుడు మావోయిస్టుల కోట! ఉద్యమాల పురిటి గడ్డ! ఈ ప్రాంతం పేరు చెప్పగానే జగిత్యాల జైత్రయాత్ర, ఇంద్రవెల్లి గుర్తుకొస్తాయి! కానీ, ఇప్పుడు అక్కడ కొత్త సిద్ధాంతం పురుడు పోసుకుంటోంది. కమ్యూనిజం స్థానంలో కాషాయ దళం చిగురు తొడుగుతోంది! క్రమక్రమంగా బీజేపీ పట్టు సాధిస్తోంది! ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత 2014 ఎన్నికల్లో టీడీపీతో పొత్తులో భాగంగా బీజేపీ బరిలోకి దిగింది. ఆ ఎన్నికల్లో ఐదు స్థానాలను గెలుచుకుంది. ఇవన్నీ కూడా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోనే! ఇక, 2018 ఎన్నికలకు వచ్చేసరికి రాష్ట్రవ్యాప్తంగా 119 స్థానాల్లోనూ ఒంటరిగా బరిలోకి దిగింది. 105 స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కలేదు. హైదరాబాద్ గోషామహల్‌లో మాత్రమే విజయం సాధించింది. అప్పటి వరకూ హైదరాబాద్, చుట్టుపక్కల మాత్రమే ప్రాబల్యం కలిగిన బీజేపీ పరిస్థితి 2023 ఎన్నికలనాటికి మారిపోయింది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా ఎనిమిది స్థానాల్లో ఆ పార్టీ విజయం సాధించింది. మరో 18 అసెంబ్లీ స్థానాల్లో రెండో స్థానంలో, మరికొన్ని స్థానాల్లో మూడో స్థానంలో నిలిచింది. ఈసారి ఏకంగా 40 అసెంబ్లీ స్థానాల్లో డిపాజిట్లు దక్కించుకుంది. ఈసారి గెలిచిన సీట్లలోనూ అత్యధికం ఉత్తర తెలంగాణలోనే! సిర్పూర్, ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, ఆర్మూర్, కామారెడ్డి, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల్లో కాషాయ జెండా ఎగరేసింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని ఒక్క గోషామహల్‌లో మాత్రమే గెలిచింది. ఈసారి బీజేపీ తన ఓటు బ్యాంకును కూడా గణనీయంగా పెంచుకుంది. 2018లో కేవలం 6.98 శాతం ఓట్లు సాధించిన బీజేపీ.. 2023 ఎన్నికల్లో 13.90 శాతం ఓటుబ్యాంకును సొంతం చేసుకుంది. బీజేపీ అభ్యర్థులు గెలుపొందిన నిర్మల్‌లో 44 శాతం ఓటింగ్, ఆర్మూర్‌లో 31 శాతం, సిర్పూర్‌లో 30 శాతం వచ్చాయి. హుజూరాబాద్, గజ్వేల్ సహా మరో 12 నియోజకవర్గాల్లో బీజేపీ 20 శాతం ఓటు బ్యాంకును సొంతం చేసుకుంది.

### గిరిజన ప్రాంతాల్లో పాగా

ఉత్తర తెలంగాణలో మరీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో బీజేపీ పాగా వేయడంపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ఒకప్పుడు మావోయిస్టుల ప్రాబలం కలిగిన గిరిజన ప్రాంతాల్లో బీజేపీ, దాని అనుబంధ సంస్థలు చాప కింద నీరులా విస్తరించాయి. ఊరూరా ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేశాయి. ప్రధానంగా బీసీ సామాజిక వర్గాలను తనవైపు తిప్పుకోవడంలో సఫలమయ్యాయి. వీటితోపాటు ప్రతి గ్రామంలో హనుమాన్ ఆలయాలు, వ్యాయామ శాలలను విరివిగా ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెగ్డేవార్ పూర్వీకుల స్వస్థలం కూడా నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి కావడంతో గత దశాబ్దకాలంలో చాలామంది యువత ఆర్ఎస్ఎస్ భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. 2014కు ముందు తెలంగాణలో ఆర్ఎస్ఎస్ శాఖలు 1600 దాకా ఉండగా.. ప్రస్తుతం 3 వేలకు చేరాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ అనుబంధ భావజాల వ్యాప్తిలో సరస్వతి విద్యామందిర్‌లు, శిశు మందిర్‌లు కూడా కీలక పాత్రను పోషిస్తున్నాయి. అడవుల్లో వనవాసీ కల్యాణ పరిషత్ (విశ్వహిందూ పరిషత్ అనుబంధం) సంఘాలు క్రియాశీలంగా హిందుత్వ రాజకీయాల వ్యాప్తిలో కీలక పాత్రను పోషిస్తున్నాయి. మరోవైపు, ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో బీజేపీ బలపడుతుండడం గమనార్హం. దీనికితోడు, ప్రధానంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలతోపాటు కేంద్రంలో అధికారంలో ఉండటం ఆ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషిస్తోంది.

# మీరు తీసుకునే సొమ్ము..
# ఫోన్ ట్యాపింగ్ పైసలే..!

**ఆ డబ్బు తీసుకుని కాంగ్రెస్‌లో చేరితే మీకు గండమే**

**విచారణలో మీపేర్లు బయటకొస్తే జైలుకెళ్లక తప్పదు**

**3.5 లక్షల మెజారిటీతో బండి సంజయ్ గెలుపు తథ్యం**

**మోదీ, సంజయ్ బీసీలు... వినోద్, వెలిచాల ఓసీలు**

**బీసీనని చెప్పుకునే పొన్నం... ఎటువైపు ఉంటవో తేల్చుకో**

**మాజీమంత్రి పెద్దిరెడ్డి, అధికార ప్రతినిధి సంగప్ప వ్యాఖ్యలు**




**కరీంనగర్, వెలుతురు, మే 03:**
"ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు పంపుతున్న సొమ్ముతో కార్పొరేటర్లను, ప్రజాప్రతినిధులను, నాయకులను కొనాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నరు. ఆ డబ్బు తీసుకునే వాళ్లకు మేం చెప్పేదొక్కటే... మీరు తీసుకునే సొమ్ము ఫోన్ ట్యాపింగ్ పైసలు. విచారణలో ఈ విషయాలన్నీ బయటకొస్తే మీకు గండమే. జైలుకు వెళ్లక తప్పదు. జాగ్రత్త" అంటూ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడ సంగప్ప హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులు ఆఫర్ చేయడంతో కరీంనగర్ కు చెందిన కొందరు కార్పొరేటర్లు కాంగ్రెస్ లోకి వెళుతున్నట్లు రాజకీయ శ్రేణుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. శుక్రవారం రోజున కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి సంగప్ప మీడియాతో మాట్లాడారు. తొలుత పెద్దిరెడ్డి మాట్లాడుతూ "దేశానికి ఎవరైతే మేలు జరుగుతుందన్న ఏకైక అంశంపైనా పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్నాయి. కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు మోదీ నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుతుంటున్నారు. దేశాన్ని ప్రపంచంలో అగ్రగామి ఇవ్వబోతున్నాడు. ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పుకోని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు బీజేపీ గెలవబోతోంది."అని చెప్పారు. బీజేపీ ప్రభంజనాన్ని ఎదుర్కోలేక రిజర్వేషన్ రద్దు పేరుతో కాంగ్రెస్ విష ప్రచారం చేస్తోందన్నారు. "రిజర్వేషన్లు ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలన్న ఉద్దేశంతో ఏ,బి, సి, డి, వర్గాలుగా విభజించి మోదీ కృషి చేస్తున్నారు. రిజర్వేషన్ రద్దుపై కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారం నా గర్కా నా ఘుట్కా తరహాలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మంచి నీళ్ళు దొరకలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది."అని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిజమైన బీసీ అయితే దేశంలో మోదీ, కరీంనగర్ లో సంజయ్ బీసీలే. కరీంనగర్ లో నువ్వు బీసీ పక్షం ఉంటావో...ఓసీ పక్షం ఉంటావో చెప్పాలన్నారు.

అనంతరం సంగప్ప మాట్లాడుతూ... జూఠా మాటల్లో కాంగ్రెస్ పార్టీ ఏక్ నంబర్ అయితే కరీంనగర్ కి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ దస్ నంబర్ అని ధ్వజమెత్తారు. ఇక్కడున్న మంత్రి ఫోన్ ట్యాపింగ్ కేసు నీరు గార్చేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. "ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో సామాన్యుని నుంచి ప్రజా ప్రతినిధుల వరకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఫోన్ టాపింగ్ లో ఉన్న ప్రధాన వ్యక్తిని ఎందుకు అరెస్టు చేయడం లేదు. ఫోన్ టైపింగ్ ద్వారా ప్రభాకర్ నుంచి వెలిచలకు మూట చెప్పి కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్ టాపింగ్ పైసలతోనే కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేంద ర్ కి టికెట్ ఇచ్చారు. ఫోన్ టాపింగ్ పైసలతో ఇతర పార్టీ నేతలను కొనాలని చూస్తున్నారు. ఫోన్ టైపింగ్ కేసు త్వరలో సిబిఐ చేతుల్లోకి చేరబోతుంది. ఫోన్ టాపింగ్ కేసులో చేతులు మారిన వందల కోట్ల రూపాయలు వెలికి తీయడం ఖాయం. ఫోన్ ట్యాపింగ్ పైసలు తీసుకుని కాంగ్రెస్ లో చేరే వారందరికీ గండం తప్పదు. జైలుకు వెళతారు. జాగ్రత్త"అని హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికల అనంతరం పొన్నం మంత్రి పదవి ఊడడం ఖాయమని జోస్యం చెప్పారు.

రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తోందన్నారు. "అగ్రవర్ణ పేదలకు , నిరుపేదలకు అభివృద్ధి ఫలాలు అందాలను ఉద్దేశంతో మోదీ గారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చారు. చట్టంలో మహిళలకు తగిన ప్రాధాన్యత ఉండాలని మోదీ గారు మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చారు. బీసీలకు గౌరవం పెంచి క్యాబినెట్లు చోటు కల్పించారు ప్రధాని మోదీ."అని చెప్పారు. "కరీంనగర్ ప్రజలు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కి ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చారు. ఈసారి బండి సంజయ్ గారు మూడున్నర లక్షల మెజారిటీతో గెలవబోతున్నారు. రాముడి పేరుతో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి, సంజయ్ కు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ బండి సంజయ్ అండగా నిలిచి వారి పక్షా పోరాడారని గుర్తు చేశారు. "బిఆర్ఎస్ గుండాలను ఎదుర్కొన్న ఒకే ఒక్క నాయకుడు బండి సంజయ్ మాత్రమే.

బండి సంజయ్‌పై ఆరోపణలు చేయడమంటే సూర్యునిపై ఉమ్మేసిన మాదిరే అనే విషయం పొన్నం మర్చిపోవద్దు"అని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరకమని పునరుద్ఘాటించారు.





## నేరేడిగోండ మండలంలోని గ్రామాలలో ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ఇంటింట ప్రచారం..

**నేరేడిగోండ, వెలుతురు మే 03:**
నేరేడిగోండ మండలంలోని ఆరేపల్లి, లింగట్ల, బండగూడ గ్రామాలలో పర్యటించి ప్రచారాన్ని చేపట్టారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్.. గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ కమలంపువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.. 10 సంవత్సరాల పాలనలో బీజేపీ ప్రభుత్వం దేశంలో తీసుకొచ్చిన సంస్కరణలను వివరిస్తూ మరొక్కసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు...
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ ముస్తాపురే, పార్టీ జిల్లా బాధ్యులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# జర్నలిస్టులారా... ఆరోగ్యం జాగ్రత్త..

**రాజకీయాల్లో ఎవడి స్వార్థం వాడిదే..**

**వారికి ప్రచారం కావాలి - ఓట్లు కావాలి.**

**పాత్రికీయుల జీవితాలపై వారికి పట్టింపు లేదు.**


**కాబట్టి మన కుటుంబ సభ్యుల కోసం మనకోసం మనం జాగ్రతగా ఉండాలి.**

**హైదరాబాద్ వెలుతురు మే 03:**
ఎన్నికల సందర్భంగా జర్నలిస్ట్ లకు ఆదాయం ఏమి వచ్చిందో తెలియదు కానీ వడ దెబ్బకు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నారు.
ప్రెస్ మీట్ లు పెట్టే నేతలు ఏసీ కార్లలో తిరుగుతారు. వాళ్ళ మీటింగ్ లకు హాజరయ్యే జర్నలిస్ట్ లు మాత్రం ఎండల్లో తిరుగుతున్నారు.
మీరు పెట్టే సభలు, మీడియా సమావేశాల కోసం ద్విచక్ర వాహనాలపై తిరిగే జర్నలిస్టులకు కూడా కార్లు ఏర్పాటు చేయడం ఆయా పార్టీల అభ్యర్థులు బాధ్యతగా భావించండి.

భోజనం ఏర్పాటు చెయ్యాలి అంటే మిట్ట మధ్యాహ్నం 12 గంటల తర్వాతే పెట్టాలి అనే నిబంధన లేదు. ఎప్పుడు ఆకలేస్తే అప్పుడు తినండి. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోండి.

**నెత్తిన టోపీ తప్పక ధరించండి**

విపరీతమైన ఎండ వేడి నేపథ్యంలో ఉదయం 11 గంటల లోపు ముగిసేలా మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తే శ్రేయస్కరం. ఆయా



పార్టీల నాయకులు, పోటీ చేసే అభ్యర్థులు ఆ దిశగా ఆలోచన చేయండి.

ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో వడదెబ్బ తగిలిన జర్నలిస్టులు ఎక్కువగానే ఉన్నారు.. ఎన్నికలు తర్వాత.. అవి ఆగేవి కావు ... జరుగుతాయి.. వాటికంటే ముందు మీ ఆరోగ్యం జాగ్రత్త.




### కమలంపువ్వు గుర్తుకు ఓటువేసి
# నిండు మనస్సుతో ఆశీర్వదించండి

**సారంగాపూర్, బీరవెల్లి కార్నర్ మీటింగ్‌లలో అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్**

**సారంగాపూర్ వెలుతురు మే 03:**
గత పది సంవత్సరాలుగా దేశాన్ని సురక్షితంగా, పటిష్ఠంగా తీర్చిదిద్దిన నరేంద్రమోదీ గారిని మరోసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ గారు.. సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని బీరవెల్లి గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో





బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న ఆయన కార్నర్ మీటింగ్ కు వచ్చిన జనాలనుద్దేశించి మాట్లాడుతూ అబద్ధపు పునాదులపై రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మరోసారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుందని , కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు.. కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అత్యధిక స్థానాలతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకైన బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి గారితో కలిసి సారంగాపూర్ మండలం తోపాటు నిర్మల్ నియోజకవర్గంలో సమూల అభివృద్ధి కృషి చేస్తానని హామి ఇచ్చారు, కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు..

# సంపాదకీయం..

## ఎన్నికల వేళ..మద్యం అమ్మకాల జోరు!

ఎన్నికల వేళ మద్యం అమ్మకాలు పెరిగాయి. ఫలనా పార్టీ అన్న తేడా లేకుండా అన్ని పార్టీలు మద్యం డంపులను ఏర్పాటు చేసుకుంటు న్నాయి. కార్యకర్తలు కూడా మందులేనిదే అడుగు బయటపెట్టడం లేదు. దీనికితోడు ఎండాకాలం కావడంతో బీర్లకు యమ గిరాకీ పెరిగింది. ఎన్నికల సమయం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఇకపోతే మద్యంపై అదుపు లేకుండా పోతోంది. ఇటీవల వరుసగా గంజాయి, మాదక ద్రవ్యాల పట్టివేత సంచలనంగా మారింది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని తనిఖీలు ముమ్మరం చేయడంతో డ్రగ్స్‌తో పాటు, గంజాయి పట్టుబడుతోంది. ఇకపోతే సులువుగా డబ్బు సంపాదించాలనుకున్న వారు ఈ వ్యాపారంలోకి దిగుతున్నారు. విస్తుగొలిపే విషయం ఏమంటే చదువుకున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఇందులో పడిపోతు న్నారు. తేలికగా డబ్బు సంపాదన కోసం ఈ వ్యాపారాన్ని ఎంచుకుంటు న్నారు. మరోవైపు మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. ఎపిలో మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయవనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడు తోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చిన ఎపి సిఎం జగన్ ఇప్పుడా ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల్లో కనీసం మాటమాత్రంగా అయినా మాట్లాడడం లేదు. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు ఎన్నికల ప్రచార వేళ అమ్మకాలు పెరిగాయి. పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. ఏ పార్టీ అయినా మద్యం, ముక్క ఉండాల్సిందేనని తేల్చి చెబుతు న్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నకల తేదీలు దగ్గర పడుతున్న వేళ..అన్ని పార్టీల కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. విపక్షాలు కూడా అధికార పక్షాన్ని విమర్శించడం, రాజకీయ లబ్ధికోసం నానాయాగీ చేయడం సరికాదు. ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్న పిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో రెచ్చిపోతు న్నారు. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శి స్తున్నారు. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం.

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కండ్లకు కానరాలే...!

# ఎన్నికల్లో మొసలి కన్నీరు కారుస్తున్న కేసీఆర్...?

సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులువస్తున్నాయి. ఇక రాజకీయ నాయకుల భవిష్యత్తు రాజకీయ పార్టీల భవిష్యత్తు ప్రజలు ఓటు ద్వారానే మారుస్తారని రాజకీయ నాయకులకు గుర్తెరగాలి ఇక సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లోమెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక,సామాజిక,పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లోవేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునికటెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈపరిణామ క్రమంలో కులవృత్తులు-చేతివృత్తులుతమ ఆస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు

ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకుయాంత్రీకరణ-కార్పొరేటీకరణ దక్కాలి. కానీప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్,ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగికులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్

పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి అనేక వృత్తులుమరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్లతోవడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు.ట్రాక్టర్లు-సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరిపని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి.నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు,హేర్ కటింగ్ సెలూన్ల రాకతో .నాయి బ్రాహ్మణ(మంగళి), రెడీమేడ్దుస్తులతో దర్జీలు, జ్యూయెలరీ షాపులతో విశ్వబ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి.

### 1974లో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు

ఉమ్మడి రాష్ట్రంలో 1974లో బీసీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2014 వరకు దీని ద్వారా లక్షలాది మందికి సబ్సిడీ రుణాలు అందాయి. రజక, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్లను 1976 లో స్థాపించారు. అనేక బీసీ సంఘాల విజ్ఞప్తి మేరకు 2006-2007లో వడ్డెర, విశ్వబ్రాహ్మణ, ఉప్పర, మేదర, శాలివాహన, భట్రాజు, పూసల, దర్జీ, వాల్మీకి, గీత, సంచార జాతుల ఫెడ రేషన్లను రెండు దఫాలుగా ఏర్పాటు చేశారు. బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా ఇచ్చిన మార్జిన్ .మనీ రుణాలను మాఫీ చేయాలని ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘాలు అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా 2007లో 18 లక్షల మంది బీసీ లబ్ధిదారులకు చెందిన దాదాపు రూ.800 కోట్ల రుణాలను మాఫీ చేశారు. మార్జిన్ మనీ రుణాల స్కీము ఎత్తేయాలని, మొత్తం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరగా 20 శాతం సబ్సిడీ రుణాల పథకాన్ని ప్రారంభించారు.

### సబ్సిడీ రుణ పథకాలకు కొత్త రూపు

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సబ్సిడీ రుణాల పథ కానికి మాజీ సీఎం కేసీఆర్ కొత్త రూపు ఇచ్చారు. లక్ష రూపాయల రుణం వరకు 80%, రెండు లక్షల వరకు 70%, 3 లక్షల వరకు 60%, ఆపై రుణాలకు 50% సబ్సిడీ ఇచ్చేలా స్కీములను డిజైన్ చేశారు. స్కీముల డిజైన్ బావుంది కానీ, రుణాలు మాత్రం ఇవ్వడంలేదు. ఈ ఏడేండ్లలో 2015-16లో 3.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 50 వేలమందికి, 2018లో 5.77 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 40 వేల మందికి రుణాలు మంజూరు చేశారు. రాష్ట్రంలో 60 లక్షల బీసీ కుటుంబాలు ఉంటే ఏడేండ్లలో 90 వేల మందికే సబ్సిడీ రుణాల ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2015లో అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటైంది. అయితే బీసీ కార్పొరేషన్. ఎంబీసీ కార్పొరేషన్లకు కొన్ని ఫెడరేషన్లకు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తున్నారు. సబ్సిడీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు.

### రుణాలు మాత్రం ఇయ్యట్లే

సబ్సిడీ రుణాలు ఇస్తామని ఈ 10 లో రెండు సార్లు నోటిఫికేషన్లు ఇచ్చి బీసీ కులాల అభ్యర్థుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. 2014-15 లో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు బీసీ కార్పొరేషన్ ద్వారా 1,62,000 దరఖాస్తులు, బీసీ కుల ఫెడరే షన్ల ద్వారా 1.33,000 దరఖాస్తులు వచ్చాయి. కానీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు. 2017లో మళ్లీ దరఖాస్తులను ఆహ్వానించగా.. అప్పట్లో 5,77,000 పైగా దరఖాస్తులు వచ్చాయి. 2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు 40 వేల మందికి రూ.50 వేల చొప్పున సబ్సిడీ రుణాలిచ్చి చేతులు దులుపుకున్నారు. మిగతా 5,37,000 వేల మంది రుణాలు ఎప్పుడు వస్తాయని కాళ్లు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా.. జవాబు చెప్పే దిక్కు లేదు. ఒక్కో బీసీ కుల ఫెడరేషన్ కు రూ.200 కోట్లు కేటాయిస్తామని గతంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ, బడ్జెట్ లో చూస్తే పది పైసలు కూడా కేటాయించలేదు. ఫెడరేషన్ల లో పనిచేసే వారి జీతభత్యాలకు కూడా నిధులు కేటాయించలేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందుప్రతి దరఖాస్తు దారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు.వాస్తవానికి రాష్ట్రంలో 60 లక్షల బీసీ కుటుంబాలు ఉన్నాయి. అయితే గత ప్రభుత్వంలో సరైన ప్రచారం లేకపోవడంతో సబ్సిడీ రుణాలకు 5,77,000 దర ఖాస్తులే వచ్చాయి. పదేండ్ల ప్రగతి పండగఅంటూ రాష్ట్ర అవతరణదశాబ్ది ఉత్సవాలను బిఆర్ఎస్నిర్వహించిన సర్కార్.ఈ 9 ఏండ్లలో సంక్షేమానికి చేసిన ఖర్చు అంతంత మాత్రంగానే ఉంది.ప్రకనల్లో ఊదరగొట్టడంలో ఉన్న గొప్ప.. అమలులో లేదన్నదిప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు.. వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తంవివరాలు పరిశీలిస్తే అసలు సంగతి అర్థమైతుంది. సంక్షేమంపై చేసిన ఖర్చు వివరాలతో గతంలో ఒక రిపోర్ట్ తయారు చేశారు. దీంట్లో మొన్న వరకు ఒక్కో వెల్ఫేర్ డిపార్ట్ మెంట్లో ఎన్ని ఫండ్స్ ఖర్చు చేశారో పొందుపరిచారు. దీని ప్రకారంరాష్ట్రంలో వెల్ఫేర్ను సక్కగపట్టించుకోలేదనేదతెలుస్తున్నది. నాలుగు వెల్ఫేర్ డిపార్ట్మెంట్లలో దేంట్లోనూఒక ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగారూ.5 వేల కోట్లు దాటి ఖర్చు పెట్టలేదు. పోయినేడాది మాత్రమే అదీ దళిత బంధు కొంతమేర అమలుచేసినందుకు ఎస్సీ వెల్ఫేర్ ఖర్చు పెరిగింది.

2014-15 నుంచి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్కు మొత్తంరూ.1.35 లక్షల కోట్ల మేర బడ్జెట్



కేటాయింపులు గత టీఆర్ఎస్ ప్రభుత్వంచేసింది. అయితే ఇందులో రిలీజ్ చేసిన నిధులుసగం మాత్రమే. మొత్తం రూ.79 వేల కోట్లుఖర్చు చేసింది. అంటే ప్రతి ఏడాది యావరేజ్ గానాలుగు డిపార్ట్మెంట్లలో రూ.9 వేల కోట్ల ఖర్చుచేసింది.

### ఎక్కువ శాతం ఉన్నోళ్లను పట్టించుకోలే

రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న బీసీలకు ప్రభుత్వం ప్రతిఏటా బడ్జెట్ లో చేస్తున్న కేటాయింపులు 4% మించడం లేదు. కేటాయించిన మొత్తంలో ఖర్చు చేస్తున్నది 2% నుంచి 3 శాతమే ఉంది. రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బీసీ సంక్షేమాని కిమొత్తంగా రూ.37,862కోట్లు కేటాయించారు. ఈ మొత్తంలో ఖర్చు చేసింది రూ.24,487 కోట్లు మాత్రమే. అనేక సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోలేదు. సబ్సిడీ స్కీములు అటకెక్కాయి. కల్యాణలక్ష్మీ, ఫీజు రియింబర్స్మెంటుకు తూతూ మంత్రంగా నిధులు విడుదల చేశారు. స్కాలర్షిప్ ల కోసం రెండేండ్లు ఆగాల్సిన పరిస్థితి ఉంది.

### ఎస్సీ వెల్ఫేర్ దారుణం

రాష్ట్రంలో దళితులకు ఇప్పటి వరకు ఒరిగిందే మీ లేదు. మూడెకరాల భూమి, సబ్సిడీ లోన్లు.. ఇట్ల సర్కారు ఇచ్చిన హామీలన్నీ పత్తా లేకుండా పోయాయి. దళితబంధు అని ఆర్భాటంగా ప్రక టించినప్పటికీ పైలెట్ ప్రాజెక్టు మినహా.. స్కీమ్ ముందుకు పడలేదు. స్కీములు ప్రకటించడం, బడ్జెట్లో నిధులు కేటాయించడం తప్ప.. ఫండ్రిలీజ్చసి వాటిని అమలు చేయడం లేదని దళితులు మండిపడుతున్నారు. ఇంటర్ క్యాస్ట్ మ్యారెజ్ ఇన్సెంటివ్స్ ఇస్తలేరు. ఎస్సీ డెవలప్ మెంట్ కింద రూ.55,655 కోట్ల కేటాయించగా, రూ.29,188 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

### ఎస్టీ, మైనార్టీల సంక్షేమం అంతంతే

ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తు న్న ఖర్చు నామమాత్రంగా ఉన్నది. ఈ రెండు శాఖలకు కలిపి ఏటా చేస్తున్న యావరేజ్ ఖర్చు రూ.2,500 కోట్లు దాటడం లేదు. ఎస్టీలకు ఈ తొమ్మిదేండ్లలో రూ.25,453 కోట్లు కేటాయించ గా, రూ.16,503 మాత్రమే ఖర్చు కోట్లు చేశారు. నెలకు వంద యూనిట్ల ఉచిత కరెంట్ అమలు కావడం లేదు. గిరిజన బంధు ఇస్తామని చెప్పి పట్టించుకోవడం లేదు. డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ను పక్కకు పెట్టారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమే తప్ప వాటికి కనీస సౌ లతులను కల్పించలేదు. మైనార్టీ వెల్ఫేర్ షాదీ ముబారక్, రంజాన్ పండుగలకు చేసే ఖర్చులు, హజ్ యాత్ర అంతకు మించి ఇంకా ఏమి చేయడం లేదు. గత ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి గెలవాలని ప్రయత్నం చేసిన టిఆర్ఎస్ సర్కార్. ఇప్పుడు కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను మోసం చేయాలని చూస్తున్నట్టుగా కనిపిస్తుంది. ఇక తెలంగాణలో ఉన్న ప్రజలందరూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ తమ ఓటును సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిద్దాం.

### (శాఖల వారీగా కేటాయింపులు, ఖర్చులు (రూ.కోట్లలో)

**బీసీ సంక్షేమం**

సంవత్సరం.కేటాయింపులు.ఖర్చు
2014-15.కేటాయింపులు. 2,020.ఖర్చు1,090
2015-16.కేటాయింపులు.2,172.ఖర్చు.1,074
2016-17.కేటాయింపులు.2,537.ఖర్చు.2,832
2017-18.కేటాయింపులు.5,070.ఖర్చు.2,856
2018-19.కేటాయింపులు.5,960.ఖర్చు.3,863
2019-20.కేటాయింపులు.4,528.ఖర్చు.3,221
2020-21.కేటాయింపులు.4,356.ఖర్చు 3,023.
2021-22.కేటాయింపులు.5,522.ఖర్చు 3,178
2022-23.కేటాయింపులు.5,697.ఖర్చు3,350
మొత్తం.కేటాయింపులు.37,862.ఖర్చు.24,487

టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో తన మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం 5000 కోట్ల రూపాయలు బీసీలలో కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో చెప్పింది. పది సంవత్సరాల బడ్జెట్లో 50, 000 కోట్ల రూపాయలు కావలసిన బడ్జెట్లో ఖర్చు చేసింది ఇంతేనా....!

**ఎస్సీ వెల్ఫేర్**

సంవత్సరం.
2014-15.కేటాయింపులు 3,257.ఖర్చు.1,355
2015-16.కేటాయింపులు.4,770.ఖర్చు.2,167.
2016-17.కేటాయింపులు.6,049.ఖర్చు.2,066
2017-18.కేటాయింపులు.4,830.ఖర్చు.3,937
2018-19.కేటాయింపులు.5,173.ఖర్చు.4,014
2019-20.కేటాయింపులు.2,754.ఖర్చు.3,503
2020-21.కేటాయింపులు.2,610.ఖర్చు.3,080
2021-22.కేటాయింపులు.5,588.ఖర్చు.5,616
2022-23.కేటాయింపులు.20,624.ఖర్చు.3,450
మొత్తం.55,655.ఖర్చు.29,188.

**ఎస్టీ వెల్ఫేర్ సంవత్సరం**

2014-15.కేటాయింపులు 1,549. ఖర్చు.719
2015-16.కేటాయింపులు.3,262.ఖర్చు.1,711
2016-17.కేటాయింపులు.3.723.ఖర్చు.1,187
2017-18.కేటాయింపులు.2,723.ఖర్చు.2,816
2018-19.కేటాయింపులు.3,540.ఖర్చు.2709.
2019-20.కేటాయింపులు.1,899.ఖర్చు.2299
2020-21.కేటాయింపులు.2,286.ఖర్చు.1,809
2021-22.కేటాయింపులు.3,056.ఖర్చు.1,709
2022-23.కేటాయింపులు.3.415.ఖర్చు.1,850
కేటాయింపులు.మొత్తం.25,453.ఖర్చు16,809.

గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పాలల్లో చరిత్ర. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఎస్సీ ఎస్టీలకు బీసీలకు మేము అభివృద్ధి చేశాం అంటూ గొప్పలు చెప్పుతూ

మొసలి కన్నీరు కారుస్తున్న కేసీఆర్. ఇక రిజర్వేషన్లను ఎత్తేయడమే బిజెపి. ఆర్ఎస్ఎస్. మూల సిద్ధాంతం.1978లో మండల్ కమిషన్కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర.మోదీ కి బీసీలపై ప్రేమ లేదు.

మరోవైపు భారతీయ జనతా పార్టీ యువతను చైతన్యం చేయాలన్న ఉద్దేశంతో అయోధ్యలో గత జనవరి 22న,2024 తేదీన రామ మందిరం ప్రారంభించారు.

యువతను ప్రచారానికి వాడుకుంటుంది. భవిష్యత్తులో యువత ఓట్లు తమ వైపు తిప్పుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది ఇలాంటి పరిస్థితుల్లో యువ ఓటర్ల నిర్ణయంతోనే తెలంగాణలో ఎన్నికల్లో పార్లమెంటు స్థానాలు గెలుచుకోవాలని చూస్తూ ఉంది.ఇప్పటికైనా తెలంగాణ సమాజం మొత్తం ఒకసారి ఆలోచించి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుని పీడిత ప్రజల శ్రేయస్సు కోరుకునే కాంగ్రెస్కు ఓటేయాలని ప్రజలని కోరుకుందాం.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్ సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433

# ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ నిధుల పెంపు

### ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల - తదనుగుణంగా సొంత వ్యయం తగ్గుదల

దేశంలో ప్రతి ఒక్కరికీ అందుబాటు వ్యయంలో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌలభ్య కల్పనను జాతీయ ఆరోగ్య విధానం-2017 (ఎన్‌హెచ్‌పి) నిర్దేశించింది. ఈ లక్ష్య సాధనలో భాగంగా ఆరోగ్య మౌలిక సదుపాయాల సృష్టి, సేవల మెరుగుదల, ఆరోగ్య భరోసా దిశగా అభిలషణీయ స్థాయిలో ప్రభుత్వ వ్యయం అవసరం. తదనుగుణంగా 2020-21, 2021-22 సంబంధిత తాత్కాలిక అంచనాలు సహా జాతీయ ఆరోగ్య ఖాతాల (ఎన్‌హెచ్‌ఎ) సమకాలీన సమాచారం ప్రకారం ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం (జిహెచ్‌ఇ) పెంపులో ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ మేరకు దేశీయ స్థూలోత్పత్తి (జిడిపి)లో ప్రభుత్వ ఆరోగ్య వ్యయం నిష్పత్తి 2014-15తో పోలిస్తే 2021-22 మధ్య ఎన్నడూలేని స్థాయిలో 63 శాతానికి పెరిగిందని 'ఎన్‌హెచ్‌ఎ' అంచనాలు చూపుతున్నాయి. కాగా, 2014-15లో ఇది 1.13 శాతం నుంచి 2019-20 నాటికి 1.35 శాతానికి పెరిగింది. అటుపైన వరుసగా 2020-21లో 1.60 శాతానికి , 2021-22లో 1.84 శాతానికి పెరిగింది. అదే తలసరి పరంగా చూస్తే... 2014-15లో ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం ?1,108 కాగా, 2019-20లో ?2,014కు పెరిగింది. అటుపైన 2020-21లో ?2,322కు, 2021-22లో ?3,156కు చేరుకోవడమే కాకుండా ఈ ధోరణి మరింత కొనసాగి, తాత్కాలిక అంచనాల ప్రకారం 2014-15 స్థాయితో పోలిస్తే దాదాపు మూడు రెట్లు అధికంగా నమోదైంది.

ఆరోగ్య బీమా కల్పనలో ప్రభుత్వ ఆర్థిక వ్యయం 2013-14లో ?4,757 కోట్లు కాగా, 2021-22లో అది ?20,771 కోట్లకు చేరి, పెరుగుదల 4.4 రెట్లుగా నమోదవడం ఈ సందర్భంగా గమనించాల్సిన మరో ముఖ్యాంశం. ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జనారోగ్య యోజన (ఎబి-పిఎంజెఎవై) రాష్ట్ర ఆరోగ్య హామీ/బీమా పథకాలలో ప్రభుత్వ పెట్టుబడుల పెరుగుదలకు ఇది నిదర్శనం. అంతేకాకుండా ఆరోగ్యంపై సామాజిక భద్రత వ్యయంలో (ప్రభుత్వ-నిధులతో ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య వ్యయం వాపసు, సామాజిక ఆరోగ్య బీమా కార్యక్రమాలు సహా) ప్రభుత్వ వాటా 2014-15 నాటికి ఆరోగ్యంపై మొత్తం వ్యయం (టిహెచ్‌ఇ) 5.7 శాతం కాగా, 2019-20లో 9.3 శాతానికి పెరిగింది. ఈ గణాంకాలను బట్టి 'ఎన్‌హెచ్‌పి-2017' నిర్దేశించిన మేరకు ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వ పెట్టుబడుల పెరుగుదలతోపాటు ఆరోగ్య పరిరక్షణలో వ్యక్తులపై ఆర్థిక భారం తగ్గింపు దిశగా సానుకూల మార్పు స్పష్టమవుతోంది.

ఈ మేరకు 'టిహెచ్‌ఇ'లో వాటాపరంగా ఆరోగ్యంపై సొంత వ్యయం (ఒఒపిఇ) 2014-15, 2019-20 సంవత్సరాల మధ్య క్రమేణా 62.6 శాతం నుంచి 47.1 శాతానికి తగ్గిపోవడం ఓ శుభపరిణామం. ఇక 'ఎన్‌హెచ్‌ఎ' తాత్కాలిక అంచనాల ప్రకారం 'ఒఒపిఇ' వాటా 2020-21లో 44.4 శాతానికి దిగిరాగా, 2021-22కల్లా అది 39.4 శాతానికి పడిపోవడం తగ్గుదల ధోరణి కొనసాగడానికి నిదర్శనం. ఈ విధంగా



2014-15 నుంచి కేవలం 7 సంవత్సరాల్లో 'ఒఒపిఇ' మునుపెన్నడూ ఎరుగని రీతిలో 37 శాతానికి దిగిరావడం దేశ పౌరులకు గణనీయ ఉపశమనమిచ్చింది. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి పీడించిన (2020-21, 2021-22) సంవత్సరాల్లో కూడా 'ఒఒపిఇ'లో క్షీణత నమోదు కావడం గమనార్హం. అందునా వైరస్ ఉధృతి ఫలితంగా ఆరోగ్య సంరక్షణ అవసరం అత్యంత అధిక స్థాయికి చేరిన నేపథ్యంలో 'ఒఒపిఇ' తగ్గుదల అసాధారణం. మన ఆరోగ్య వ్యవస్థ పునరుత్థాన సామర్థ్యం, సేవల సౌలభ్యం, ఆర్థిక రక్షణ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యల ప్రభావం తదితరాలకు ఈ తగ్గుదల ఓ తిరుగులేని ఉదాహరణ.

గడచిన దశాబ్ద కాలంలో 'ఒఒపిఇ'లో స్థిరమైన తగ్గుదల ధోరణికి అనేక అంశాలు దోహదకారులుగా నిలిచాయి. వీటిలో 'ఎబి-పిఎంజెఎవై' ద్వారా ఆరోగ్య బీమా రక్షణ వల్ల ప్రజలు భారీ స్థాయిలో పొదుపు చేయగలగడం ముఖ్యాంశం. ఈ పథకం ప్రారంభమయ్యాక ఆస్పత్రులలో చేరిన 6.5 కోట్ల మందికిపైగా ప్రజలకు ఉచిత చికిత్స లభించడం ద్వారా 'ఒఒపిఇ' తగ్గుదలతో ?1,35,000 కోట్ల మేర సంచిత ఆదా నమోదైనట్లు అంచనాలు పేర్కొంటున్నాయి. కేన్సర్ సహా తీవ్ర అనారోగ్యాలకు వైద్యంతోపాటు శస్త్రచికిత్సలు ఉచితంగా అందుబాటులోకి రావడంతో లబ్ధిదారులకు ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులపాలయ్యే బాధ తప్పింది.

దేశవ్యాప్తంగా ప్రత్యేకించి... చికిత్స కోసం చేరిక, ప్రసవాలు వంటి వాటికోసం ప్రభుత్వ ఆస్పత్రులు, సౌకర్యాల వినియోగం పెరిగిందని జాతీయ నమూనా సర్వే (2017-18) పేర్కొంది. ఈ మేరకు ఉచిత అంబులెన్స్ సదుపాయం సహా ప్రభుత్వ ఆస్పత్రులలో ద్వితీయ-తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం (దీనికింద 2016 నుంచి 2.59 కోట్ల మందికి ఉచిత డయాలసిస్ సదుపాయం లభించింది) వంటివి 'ఒఒపిఇ' తగ్గుదలకు కీలక దోహదకారులుగా నిలిచాయి. ఇక ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచితంగా మందులు, రోగ నిర్ధారణ పరీక్షలు వంటివి అందుబాటులో ఉండటం సొంత వ్యయం తగ్గుదలకు ప్రధాన చోదకాలు. ఇందులో భాగంగా 1,69,000కు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (ఎఎఎం, ఆరోగ్య శ్రేయో కేంద్రాలు)సహా ప్రభుత్వ ఆస్పత్రులలో మందుల లభ్యత, రోగనిర్ధారణ సేవల నిరంతర మెరుగుదలవల్ల పేద కుటుంబాలకు భారీగా సొమ్ము పొదుపైంది. ఈ మేరకు 'ఎఎఎం' ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా 105 రకాల మందులు, 14 రకాల రోగనిర్ధారణ పరీక్షలు ఉచితంగా లభిస్తున్నాయి. అలాగే 'ఎఎఎం' ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 172 రకాల మందులు, 63 రకాల రోగనిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అంతేగాక 'ఎఎఎం'ల ద్వారా నిర్దేశిత అసాంక్రమిక వ్యాధుల (ఉదాహరణకు అధిక రక్తపోటు, మధుమేహం) ముందస్తు పరీక్ష, ఉచిత చికిత్స కూడా తప్పనిసరి చేయబడింది. వీటిద్వారా పేదలకు ఆరోగ్యకర జీవితం లభించడంతోపాటు భవిష్యత్తులో ప్రాణాంతక వ్యాధులతో విపరీత వ్యయం బారినపడకుండా రక్షణ లభిస్తుంది.

దేశవ్యాప్తంగా నేడు అన్ని జిల్లాల్లోనూగల 10,000కుపైగా జనౌషధి కేంద్రాల ద్వారా 1,900కు పైగా నాణ్యమైన జనరిక్ మందులతోపాటు దాదాపు 300 శస్త్రచికిత్స పరికరాలు, వస్తువులు తక్కువ ధరకు లభిస్తున్నాయి. ఈ పథకం వల్ల 2014 నుంచి లబ్ధిదారులకు ?28,000 కోట్లు ఆదా అయినట్లు అంచనాలు పేర్కొంటున్నాయి. అంతేగాక కరోనరీ స్టెంట్‌లు, ఆర్థోపెడిక్ మోకాలి ఇంప్లాంట్లు, కేన్సర్ మందులు, ఇతర ప్రాణరక్షక ఔషధాల ధరల నియంత్రణ ద్వారా ప్రజలకు ఏటా ?27,000 కోట్ల దాకా ఆదా అవుతోంది. ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల ధోరణిని వరుస ఆర్థిక అధ్యయనాలు కూడా నివేదిస్తున్నాయి. ఈ మేరకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఈ వ్యయం నిష్పత్తి 'జిడిపి'లో 1.6 శాతం కాగా, 2021-22లో (సవరించిన అంచనాల మేరకు) 2.2 శాతంగా నమోదైంది. అయితే, ఆరోగ్య సేవలు-వస్తువులపై మాత్రమేగాక ప్రజారోగ్య సంబంధిత కీలక సామాజిక నిర్ణయాత్మకాంశాలైన నీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రభుత్వ వ్యయాన్నికూడా ఆర్థిక అధ్యయన అంచనాలు పరిగణనలోకి తీసుకుంటాయి.

ప్రజారోగ్యంపై పారిశుధ్యం, సురక్షిత తాగునీటి సరఫరా సానుకూల ప్రభావం చూపుతాయి. ఈ దిశగా 2019లో 'జల్ జీవన్ మిషన్' ప్రారంభించినపుడు దేశవ్యాప్తంగా కేవలం 3.23 కోట్ల (మొత్తం 19.4 కోట్లు) గ్రామీణ కుటుంబాలకు (అంటే 17శాతం) మాత్రమే కొళాయిల ద్వారా నీరు సరఫరా అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 14.7 కోట్ల గ్రామీణ కుటుంబాలకు (76 శాతం) ఇంటింటా కొళాయి కనెక్షన్ ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) నివేదిక ప్రకారం ప్రతి గ్రామీణ నివాసంలో కొళాయి నీరు అందుబాటులోకి వస్తే ఐదేళ్ల మొత్తం 4 లక్షల మందికి ప్రాణరక్షణ లభిస్తుంది. అలాగే స్వచ్ఛ్ భారత్ మిషన్-గ్రామీణ (ఎస్‌బిఎం-జి) కార్యక్రమం ద్వారా భారతదేశాన్ని బహిరంగ విసర్జన రహితం (ఒడిఎఫ్)గా మార్చడం ద్వారా 2014-2019 అక్టోబరు మధ్య కాలంలో (అతిసారం, ప్రొటీన్ సహిత పోషకాహార లోపం వల్ల సంభవించే) 3,00,000కుపైగా మరణాలను నివారించినట్లు కూడా 'డబ్ల్యుహెచ్‌ఒ' నివేదిక అంచనా వేసింది.

మొత్తంమీద ప్రజారోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల, 'ఒఒపిఇ'లో స్థిరమైన తగ్గుదల ధోరణులతోపాటు ఆరోగ్య సంరక్షణపై 'జిహెచ్‌ఇ' సహా సామాజిక భద్రత పథకాల వాటా పెరుగుదల వంటివి దేశం మరింత ప్రగతిశీల ఆరోగ్య వ్యవస్థ వైపు సానుకూల రీతిలో పయనించడాన్ని సూచిస్తున్నాయి. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (వైద్య కళాశాలలు, కొత్త 'ఎయిమ్స్'ల ఏర్పాటు లక్ష్యం), ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ మౌలిక సదుపాయాల మిషన్ (సంక్లిష్ట సంరక్షణ విభాగాల సృష్టి వగైరాల కోసం) అత్యవసర ప్రతిస్పందక-ఆరోగ్య వ్యవస్థ సన్నద్ధత ప్యాకేజీ వంటి వివిధ పథకాల కింద మౌలిక తోడ్పాటు దిశగా నిధులు కేటాయించబడుతున్నాయి. అదేవిధంగా బాలలు-వయోజనుల కోసం 'ఐసియు' తదితర సదుపాయాల కల్పన, దేశంలోని ఆరోగ్య మౌలిక సదుపాయాల బలోపేతం వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. వీటితోపాటు 15వ ఆర్థిక సంఘం కేటాయించిన (?70,000 కోట్లు) నిధుల నుంచి స్థానిక సంస్థలకు ఆరోగ్య గ్రాంట్ల రూపంలో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థకు ఆర్థిక సహాయం అందించబడుతోంది. ఈ మూలధన వ్యయాలతో దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ ఆస్తుల సృష్టితోపాటు దీర్ఘకాలిక ప్రభుత్వ రాబడి వ్యయాన్ని కూడా పెంచుతాయి. తద్వారా కేంద్ర, రాష్ట్రాల పరంగా మొత్తం ప్రభుత్వ ఆరోగ్య వ్యయం మరింత పెరుగుతుంది.

సమీప భవిష్యత్తులోనే సార్వత్రిక ఆరోగ్య రక్షణ స్వప్న సాకారం దిశగా భారత ఆరోగ్య వ్యవస్థ సంస్కరణ -సామర్థ్యం -పరివర్తన మార్గంలో పయనిస్తోంది. ఈ కృషి యావత్తూ సరైన దిశలో సాగుతున్నదని ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం పెంపు, 'ఒఒపిఇ' తగ్గింపు వంటి ఇటీవలి ధోరణులు స్పష్టం చేస్తున్నాయి.



- డాక్టర్ వినోద్ కె పాల్
'నీతి ఆయోగ్'
(ఆరోగ్య విభాగం) సభ్యులు.



## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

**నవాబుపేట్ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్...**

**నవాబు పేట్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడుఅధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్): నవాబుపేట్ మండలంలోని అత్తాపూర్ .పూలపల్లి .నారెగూడ. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గడపగడప ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా నవాబు పేట్ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్ మేడిపల్లి వెంకటయ్య వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ... నవాబు పేట్ మండల వైస్



ఎంపీపీ బందయ్య గౌడ్ అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య పలు గ్రామాలలో గడపగడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామనితెలిపారు. పదేళ్ల బీజేపీ బి ఆర్ ఎస్ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని వైస్ ఎంపీపీ బంద్ అయ్యా గౌడ్ విమర్శించారు. బీజేపీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, సంక్షేమమనే మాటే మరిచారని ఆరోపించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

**నామినేషన్‌కు హాజరైన తుంగతుర్తి రవి**

మేడిపల్లి, వెలుతురు: పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ ర్యాలీ కార్యక్రమానికి హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మరియు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, మహిళా నాయకులు.



ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న విజయం నిశ్చయం అని, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. పట్టభద్రులు అందరూ రేవంత్ అన్న పాలనలో జరిగే అభివృద్ధి పనులు , నియామకాలను చూసి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- కమిషనర్ సత్యనారాయణ రెడ్డి**

తుర్కయంజాల్,వెలుతురు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం నాడు మునుగనూరు లోని విజయ ఫార్మసీ కాలేజీలో ప్రత్యేక ఓటర్ నమోదు, ఓటింగ్ యొక్క ప్రాముఖ్యతను వారు తెలియజేయడం జరిగింది. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించనీకే, కాపాడుకోనికే ప్రతి ఒక్కరూ వయోజన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఒకవేళ మీరు ఓటు వేయకపోతే ఆ సమర్థులైన నాయకులు ఎన్నికల్లో విజయం సాధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని వారు పేర్కొన్నారు. పోలింగ్ శాతం పెంచే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హరీష్, ప్రవీణ్, జవాన్ సుధాకర్ ,శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించండి...

**బిఆర్ఎస్వి నాయకుడు కోల శేఖర్ ముదిరాజ్.**

వెలుతురు న్యూస్,నారాయణపురం: బడుగు బలహీన వర్గాల బిడ్డ భువనగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి భువనగిరి ఎంపీగా గెలిపించాలని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ నాయకుడు కోల శేఖర్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ బీసీ సామాజిక వర్గాలకి పెద్దపీట వేసిందని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాలకు చెందిన క్యామ మల్లేశ్ ఎంపీగా విజయం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని, కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, కెసిఆర్ ఆశీర్వదించిన బిసి బిడ్డ క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించి వారికి కానుకగా ఇవ్వాలని, భువనగిరి గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని సందర్భంగా తెలియజేశారు.



# లింగంపల్లి గ్రామంలో బిజెపి ఇంటింట ప్రచారం

**మండల ఇంచార్జ్ సోమనోల్ల రామకృష్ణారెడ్డి. శ్రీకాంత్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్): నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింట ప్రచారం నిర్వహించిన నవాబుపేట్ మండల ఇన్చార్జ్ సోమనోల్ల రామకృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇంటింట ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని వారు పేర్కొన్నారు పార్లమెంట్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా నవపేట్ మండలంలోని గ్రామాల్లో పలు ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు దీని ఉద్దేశించి లింగంపల్లి గ్రామంలో ఇంటింటా



ప్రచారం నిర్వహించి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే దిశగా ఓటు వేయాలని ఆయన పేర్కొన్నారు కేంద్రంలో మోడీ పాలన వచ్చినప్పటి నుంచి ప్రతి పేద కుటుంబానికి అన్ని స్కీములు అందుతున్నాయని ఉచితరేషన్తో పాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు స్మశానవాటికలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన వినని ఆయన పేర్కొన్నారు వచ్చే ఎన్నికలలో ప్రజలు ఆశీర్వాదంతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. గ్రామ అధ్యక్షులు చంద్రకాంత్, బిజెపి సీనియర్ నాయకులు కంతి రాములు, మహిపాల్ పాండు, టీ నాగేష్, గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక-తీన్మార్ మల్లన్నకు మద్దతుగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మరియు టీం...

**ఖమ్మం,వరంగల్,నల్గొండ, పట్టబద్రుల శాసన మండలి సభ్యునిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిద్దాం**

**...కాంగ్రెస్ నేత సమ్మిగౌడ్**

**తనకున్న కోటిన్నర ఆస్థి ని సి.ఎస్ కు అప్పగించి ఎన్నికల బరిలోకి దిగుతున్న తీన్మార్ మల్లన్న**

**కేసముద్రం మండలంలోని దాదాపు 2000 ఓటర్లను ప్రత్యక్షంగా కేసముద్రం మండల పార్టీ నాయకులతో కలిసి మల్లన్నను గెలిపించాలని అభ్యర్థిస్తూ కౌన్సిల్‌కు పంపిస్తాం... సమ్మిగౌడ్ & టీం**



కేసముద్రం వెలుతురు మే 03: ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖమ్మం వరంగల్ నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి శుక్రవారం రోజున నల్గొండ కలెక్టరేట్ ఆవరణములో నామినేషన్ దాఖలు చేశారు. దానికంటే ముందు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తనకున్న కోటిన్నర ఆస్థిని తెలంగాణ ప్రభుత్వానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా సి ఎస్ కు అందజేయాలని కోరుతూ, చట్టసభలో నిరంతరం ప్రజల సమస్యలపై కొట్లాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగులకు అండగా ఉంటానని ప్రజలకు కష్టమొచ్చిన కన్నీళ్లు వచ్చినా సంతోషం వచ్చిన ప్రతి దానిలో పాలుపంచుకుంటానని, ప్రతి రూపాయికి జవాబు దారునిగా ఉంటానని ప్రమాణ పూర్తిగా తెలియజేస్తున్నాను.గతంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పైన పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓటమి చెందానని అటువంటిది మళ్లీ పునరావృతం కాకుండా ఈసారి పట్టభద్రులు ఎమ్మెల్సీ విజయం సాధించేందుకు దోహదపడాలని కోరారు.ఈ సమావేశానికి హాజరైన కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మిగౌడ్ తన యొక్క పూర్తి మద్దతు తెలియజేస్తూ కేసముద్రం మండలంలో ఉన్నటువంటి దాదాపు రెండువేల గ్రాడ్యుయేట్ ఓటర్లను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి తీన్మార్ మల్లన్న గెలిపించుటకై నా పూర్తి సహకారం అందజేస్తానని తీన్మార్ మల్లన్న కు మాటిచ్చారు.

# అభివృద్ధిని చూసి బిజెపికి ఓటు వేయాలి

**పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్**

వెలుతురు నారాయణఖేడ్ మే 03 మెదక్ జిల్లా : శంకరంపేట్.. గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి మూడోసారి భారతీయ జనతా పార్టీని ప్రజలు గెలిపించాలని పెద్దశంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఇసుక పాయల తాండ ఆరేపల్లి గొట్టిముక్కుల రాఘవాణి తాండ పెద్దశంకరపేట పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. బిజెపి ప్రభుత్వ హయాంలో నే 161వ జాతీయ రహదారి పనులు జరిగాయి అన్నారు.. గరీబ్ కళ్యాణ్ అన్న యువజన ద్వారా దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా ప్రతి ఒక్కరికి బియ్యం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు.. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ





కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాయకులు సూర్య ప్రకాష్ వడితే సుభాష్ శ్రావణ్ కుమార్ మంగలి కృష్ణ శ్రీహరి సంగమేశ్వర్ బొగుడాల కృష్ణ సాయిలు ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# మూడోసారి ప్రధానమంత్రి మోడీ కావడం... పాలమూరులో అరుణమ్మ గెలవడం పక్కా

మక్తల్ అసెంబ్లీ వెలుతురు 03: భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ రోడ్ షో మక్తల్ మున్సిపాలిటీ, ఊట్కూర్ మండలం, నర్వ మండలం, ఆత్మకూర్ అమర్ చింత మరియు ఆత్మకూర్ మున్సిపాలిటీ మండలాల, వారిగా రోడ్ షో నిర్వహించడం జరిగింది భారీ ఎత్తున కార్యకర్తలు మరియు ప్రజలు అరుణమ్మకి బ్రహ్మరథం పడుతున్నారు రాబోయేది బిజెపి నరేంద్ర మోడీ గారు మూడోసారి ప్రధానమంత్రి కావడం పాలమూరులో అరుణమ్మ గెలవడం పక్కా అని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు పాలమూరు అభివృద్ధి చెందాలంటే నేరుగా నిధులు బిజెపి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని అరుణమ్మ కోరారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కర్ణాటక కోలార్ ఎంపీ మునిస్వామి, బొక్క బాల్ రెడ్డి మక్తల్ అసెంబ్లీ ప్రబారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, పావని మల్లికార్జున్ ,మున్సిపల్ చైర్మన్ కర్ణ స్వామి అసెంబ్లీ కన్వీనర్, బలరామరెడ్డి ఎంపీటీసీ రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా అధ్యక్షులు నరసింహారెడ్డి యువమోర్చా అధ్యక్షులు భరత్, మక్తల్ టౌన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మక్తల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఊట్కూర్ మండలాధ్యక్షుడు రమేష్ , అమరచింత మండల అధ్యక్షుడు హరీష్ అమరచింత మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్, ఎం రాజు, మున్సిపల్ కౌన్సిలర్ అశ్విన్ సత్యం, అశోక్ ,నరాల నారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సుదీప్, కల్పన మరియు ఎంపీటీసీలు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.





## బి ఆర్ ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, 03 మే, వెలుతురు :**
లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని హౌసింగ్ బోర్డు కాలనీలో స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలోనివాసులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, 4 నెలల కాంగ్రెస్ పాలనలో అటు రైతులు, ఇటు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. స్త్రీలకు 2500 ఇస్తామని మోసం చేశారని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులైన అందరికీ ఇప్పటికీ అందలేదని ఇటువంటి మోసం చేసే పార్టీని ప్రశ్నించే గొంతు లేకపోతే రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తారని అన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు కొరకు బి ఆర్ ఎస్ పార్టీ నుండి జహీరాబాద్ ఎంపీ గా బరిలో యున్న మన గాలి అనిల్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించ్చారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు వెంకట్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల , పద్మజ , నాయకులు మొహియుద్దీన్, తంజిం, యాకూబ్ , బండి మోహన్, నామ కిరణ్, అబ్దుల్లా, తులసీదాస్ గుప్త, ప్రభు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### ఫయాజ్ నగర్ ఇంచార్జ్ మహమ్మద్ గౌస్

**జహీరాబాద్, 03 మే, వెలుతురు :**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీని ఇవ్వాలని ఫయాజ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌస్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ పట్టణంలోని ఫయాజ్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పది ఏళ్లలో మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలను నష్టపరిచిందని అందుకు ప్రజలందరూ మోదీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు .400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి వాళ్లు కుట్ర పన్నుతున్నారన్నారని, రాజ్యాంగాన్ని మారిస్తే అన్ని వర్గాల ప్రజలు ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల మేలు కోసం 6 గ్యారంటీలు అమలుచేసి మాట నిలబెట్టుకున్నాం అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంతో దేశం రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సమద్, మొహమ్మద్ ఆరిఫ్, ఇస్మాయిల్, అలీం, ఖాజా పాషా, జవీద్, ఆసిఫ్, జహంగీర్, ఇసాం, తదితరులు పాల్గొన్నారు.





## ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలి

### - ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా, మే 3 (వెలుతురు):**
శుక్రవారం ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ శశాంక చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పోలింగ్ కేంద్రాలను (ఖజాగుడాలోని PS NO.13,14,15 & 16,




దర్గాలోని PS NO%.5,6,7,8,9,10) సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి వేసవి కాలమును దృష్టిలో పెట్టుకొని అవసరమైన తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వంటి మౌలిక వసతులు కల్పించాలని, అదే విధంగా ఓటర్లకు ఇబ్బంది కలగకుండ తాగునీరు, షామియానా వంటి వసతులు కల్పించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఆందోళన గురికుండా, ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఎఈఆర్ఓ రజినీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు

## హోమ్ ఓటింగ్ ఫెసిలిటీ ఏర్పాటు

### రిటర్నింగ్ అధికారి కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా,మే 3 (వెలుతురు):**
పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేల అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ శశాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా హోమ్ ఓటింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 54 టీములతో ఈ నెల 4వ తారీఖు నుండి 6వ తారీఖు వరకు హోం ఓటింగ్ జరుగుతుందన్నారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గంలో ఏవియస్ సి 695, ఏవిపిడి 420 ఓటర్లు ఉండగా, 1115 మంది ఓటర్లు తమ వోటు హక్కును ఈ హోమ్ ఓటింగ్ ద్వారా వినియోగించుకొనున్నారని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారటీతో గెలిపించుకోవాలి

### చేవెళ్ళ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంఛార్జి పామేన భీమ్ భరత్



**శంకర్‌పల్లి, మే 3 (వెలుతురు):**
శంకర్‌పల్లి మండలం బుల్కాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ భరత్ ఆధ్వర్యంలో ప్రచారం మరియు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఈ సందర్భాంభంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను మరియు గ్రామ ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఈ సారి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యంలో అత్యంత భారీ మెజారిటీతో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్‌కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా కష్టపడి పనిచేయాల్సినఆవశ్యకతను ఆయన వివరించారు.

గత డెబ్బై ఏళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంత మొందించి , ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడే కాంగ్రెస్‌కు అధికారంలోకి తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ చేవెళ్ళ అసెంబ్లీ కో ఆర్డినేటర్ జ్యోస్న శివారెడ్డి, మండల నాయకులు జనార్దన్ రెడ్డి రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి , గ్రామ అధ్యక్షులు, బి బ్లాక్ ప్రెసిడెంట్ రమ్య శ్రీ ప్రవీణ్ కుమార్, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు ఎంపిటిసి లు, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుపై దూరదృష్టి ఉన్న నేత ప్రధాని మోదీ

### ప్రజల దృష్టి మరల్చడానికి అబద్ధపు మార్ఫింగ్ వీడియోలను ప్రతిపక్షాలు సృష్టించారు

### ఫేక్ వీడియోస్ సృష్టించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

### ప్రధాని మోడీ ఆటోగ్రాఫ్ అడిగిన అమెరికా అధ్యక్షుడు జో బిడెన్

### ప్రధాని మోదీని మై బాస్ అని పొగిడిన రష్యా ప్రధానమంత్రి

**జహీరాబాద్, 03 మే, వెలుతురు :**
సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కరువు, ప్రజల్లో అశాంతి తీవ్రం అయ్యాయని పొంగులేటి సుధాకర్ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యదర్శి, తమిళనాడు ఇన్చార్జి ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాబోయే ఎంపీ ఎన్నికలో మీరందరూ నరేంద్ర మోడీ రూపంలో ఒక కుటుంబ సభ్యునిగా బిజెపి అభ్యర్థి ప్రతినిధిగా కమలం గుర్తును ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లి బిజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో "ఇంతింతై వటుడింతై ఆకాశమంతై " అన్నట్లు పార్టీ ఎదిగిన తీరును చూసి జీవించుకోలేక ప్రతిపక్షాల్లో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, ఇతర ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఇండియా అలయన్స్ పేరుతో ఒక కూటమిగా ఏర్పడి వాళ్ళలో వారికే ఎలాంటి సఖ్యత లేక ప్రధానమంత్రి ఎవరో తెలియని పరిస్థితిలో నరేంద్ర మోడీపై బురద చల్లే భాగంగా, ప్రజల దృష్టి మళ్లించి వర్గాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టే పనిలో భాగంగా అబద్ధపు మార్ఫింగ్ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిందని దుయ్యబట్టారు. దీనిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా విమర్శలు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ ఫేక్ వీడియోస్ సృష్టించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు దేశంలో మత సామరస్యాన్ని భంగం కల్పించే పెద్ద నేరమని వారన్నారు. సాక్షాత్తు దేశ హోం శాఖ మంత్రి ఫేక్ వీడియో సృష్టించారని, ఇది క్షమించరాని నేరమని దీనిపై సమగ్ర విచారణ జరగాలని వారు డిమాండ్ చేశారు. నేను జీవించి ఉన్నంతకాలం




ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ రిజర్వేషన్లను బంద్ చేయడం జరగదని స్వయాన ప్రధానమంత్రి మోడీ మొన్న జరిగిన జహీరాబాద్ ఎన్నికల ప్రచార సభలో అన్నారని వీరు గుర్తు చేశారు. దేశ ప్రధాని మోడీ భారతమాత ప్రతిష్టను ప్రపంచ పటంలో ఇనుమడింపజేసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఒక సామాన్య టీ స్టాల్ వ్యాపారిగా పేదరికం అంటే ఏమిటో తెలిసే వాడిగా, 140 కోట్ల మంది దేశ ప్రజలు తమ కుటుంబ సభ్యులుగా భావించే వ్యక్తిగా మా దేశ ప్రధానిగా ఉండడం మన అందరి అదృష్టం అని వారు తెలిపారు. భారతదేశ ప్రధానిగా మోదీ ఉండటం బిజెపి వారికే కాదు మొత్తం దేశానికే గర్వకారణం అని వారు అన్నారు. ఇవన్నీ మనము చెప్పే మాటలు కావని రష్యా అధ్యక్షుడు, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి,
అమెరికా అధ్యక్షుడు ప్రధానమంత్రి ఆటోగ్రాఫ్ కావాలని అడిగిన సంఘటనను దీనికి నిదర్శనం అని వారన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇలాంటి గొప్ప పేరు బహుశా ఏ ప్రధానికి రాలేదని చెప్పక తప్పదని వారన్నారు. ప్రపంచ దేశాలకు దిశా దశ చూపించే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారంటే వారి పరిపాలన విధానాన్ని ప్రపంచ దేశాలు కూడా గుర్తించారని అది భారతదేశానికే గర్వకారణం అని వారన్నారు. ఒక ఎంపీ సీటుతో జర్నీ ప్రారంభించిన బిజెపి పార్టీ ఇప్పుడు నాలుగు వందల సీట్లకు పైగా గెలిచే స్థితిలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రధాని మోడీ అందిస్తున్న సబ్కా సబ్కా వికాస్ వల్లే సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసే పార్టీగా.. దేశ భవిష్యత్తుపై దూరదృష్టి ఉన్న నేతగా ప్రధాని మోదీకి దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వారు గుర్తు చేశారు. తెలంగాణలోని పదిహేడు స్థానాల్లో 15 వరకు గెలిచి తీరుతామని వారు దిమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ప్రబారి సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఏక్ నాథ్ పాటిల్, సిద్దాపురం అరుణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి నియోజకవర్గ మండల అధ్యక్షులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుద.

## కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలుపుకై ఎన్నికల ప్రచారం

**జహీరాబాద్, 03 మే, వెలుతురు :**
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ మండలంలోని మల్చల్మ, మల్చల్మ తండా, శేఖాపూర్, శేఖాపూర్ తండా గ్రామాలలో మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేట్కార్ కు మద్దతుగా తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి , తెలంగాణ మాజీ ఇండస్ట్రీయల్ చైర్మన్ మహ్మద్ తన్వీర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేట్కార్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించి పార్లమెంట్ కు పంపాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో జహీరాబాద్ మండల జెడ్పీటీసీ నాగిశేట్టి రాథోడ్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోల్ల.భాస్కర్ యాదవ్,వైస్ యంపిపి.వి.రాములు, యంపిటిసి నర్సింహులు, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తానీ, పి ఏ ఐ సి ఎస్ సోసైటి వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, మాజీ సర్పంచ్ పాండురంగా రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్ ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర



ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి నల్లా ప్రతాప్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ ఇంచార్జి యన్.హర్షవర్ధన్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పి.నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ అక్తర్ గోరీ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవి



చౌహన్, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో భారతదేశం చర్చా గోష్ఠి ప్రోగ్రాంని విజయవంతం చేయాలి

### ప్రజ్ఞ భారతి చైర్మన్ డాక్టర్.ఎల్.రాజభాస్కర్ రెడ్డి

**కరీంనగర్ వెలుతురు మే 03:**
ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు కరీంనగర్‌లో నిర్వహిస్తున్న 'ఎమర్జింగ్ భారత్' కార్య క్రమానికి మేధావులు తరలి వచ్చి విజయవంతం చేయాలని, ప్రజ్ఞాభారతి చైర్మన్ డా. రాజభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజ్ఞాభారతి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో డాక్టర్ ఎల్ రాజ భాస్కర్ రెడ్డి మాట్లాడారు. గత పదేళ్లలో భారతదేశం ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తూ విశ్వ గురువుగా ఎదిగి గొప్ప శక్తిని సంతరించుకున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అయిదవ ఆర్థిక శక్తిగా ఎదిగి దేశీయంగాను, విదేశీయంగాను అభివృద్ధి సాధించి దూసుకుపోతున్నదని, దీనికి కారణం భారతదేశం బలమైన నాయకత్వం చేతిలో ఉండడమేనన్నారు. 'ఎమర్జింగ్ భారత్' కార్యక్రమంలో సమగ్ర సమాచారం



తెలియపరచడానికి ప్రముఖ కాలమిస్ట్, పొలిటికల్ అనలిస్టు ప్రముఖ రచయిత శంతను గుప్త విచ్చేస్తున్నారన్నారు.
భారతదేశము ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటుందని అంతర్జాతీయంగా పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకుంటూనే సవాళ్ళను అధిగమిస్తూ ముందుకు పోతుందని,
ప్రస్తుతం భారతదేశంలో ఉన్న సవాళ్ళు ఏమిటి? మనం ఎలా దాన్ని అధిగమించాలి అనే అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించబడుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.
ఈ సమావేశంలో ప్రజ్ఞాభారతి ప్రధాన కార్యదర్శి మందల నగేష్ రెడ్డి,జె. సత్యనారాయణ రెడ్డి, దేశిని శ్రీనివాస్ , వెచ్చ మురళి,తుమ్మల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

**ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పరిశీలన**

**రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి జిల్లా, మే 3 (వెలుతురు):** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు.

పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా శేర్లింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి శశాంక శుక్రవారం పరిశీలించారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గంలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పోస్టల్ బ్యాలెట్ సేకరణ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు జాగ్రత్తలు సూచించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ





సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అనవసర తప్పిదాలకు పాల్పడకూడదని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి వెంట శేర్లింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ స్నేహ, డిప్యూటీ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులం, మతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న బూర నరసయ్య...

**భువనగిరి వెలుతురు మే 03:** భువనగిరి జిల్లా కేంద్రంలో దీప్తి హెూటల్లో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి.









రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేస్తే నాకు కాంగ్రెస్ బి ఫామ్ ఇస్తుందా....?

బుర్ర లేని బూర నరసయ్య...

నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నితుడు అయితే భువనగిరి పార్లమెంట్ ప్రజలకు మంచిదేగా ... అభివృద్ధి జరుగుతుంది.

బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా ఉన్న సమయంలో నువ్వు తెచ్చిన నిధుల పైన శ్వేతాపత్రం విడుదల చేయి..

బూర నర్సయ్య గౌడ్ ప్రచారంలో ఏడూ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు ఎందుకు ప్రచారంకి రావడంలేదు.

కులం, మతం అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తుండు.

పసుమముల గ్రామంలో సర్వే 106 భూమి ఏడూ ఎకరాల భూమికి ఎల్ఓసి ఇచ్చిన ఘనుడు బుర నర్సయ్య గౌడ్.

నర్సయ్య గౌడ్ ఎవరితో సంసారం చేస్తుండు ... ఎన్నికల అఫడివిట్ లో చెప్పిండా ?

2014 విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఎయిమ్స్ వచ్చింది..

ఎయిమ్స్ రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు బూర నర్సయ్య గౌడ్.

భువనగిరి ఎంపీ గా కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధుల కోసం, అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి మోడీ గారిని కలిసిండు.

నువ్వు ఎంపీగా ఉండి ఎన్నిసార్లు ప్రధాన మంత్రి కలిశావు చెప్పు. కులమతాలకు అతీతంగా కోమటిరెడ్డి బ్రదర్స్ పనిచేస్తారు.. గత ప్రభుత్వం కేంద్ర నిధులు తీసుకోవడంలో విఫలమయ్యారు.. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలంటే నన్ను ఎంపీ గా గెలిపించండి...

ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంట సేపటిలో ఎమ్మెల్యేలకు, ప్రజలకు అందుబాటులో ఉంటుండు.

నేను లంగాను, దొంగన,ఫోర్జరీ చేసిన వ్యక్తి అయితే నాకు టికెట్ ఇస్తారా..?

నేను తప్పు చేస్తే మా పార్టీ వాళ్లు నాకు టికెట్ రాకుండా చేసేవాళ్ళు. మోడీ పదేళ్ల పాలనలో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. తెలంగాణలో కేసీఆర్ ప్రజల సొమ్మును దొచ్చుకుంటే మోడీ ప్రభుత్వం ఏమి చేసింది..?

కేసీఆర్ తెలంగాణ నిధులు కావాలని మోడీని అడిగిన దక్కాలు లేవు.

బిజెపి, బీఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులకు భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి పైన చిత్తశుద్ధి లేదు..

చేనేత కార్మికులకు జిఎస్టి వేసి వాళ్ళును బ్రతకాకుండా చేశారు..

రష్యా, చైనా దేశాలలో ప్రధాన మంత్రుల రాజ్యాంగం మార్చి పర్మినెంట్ ప్రధానమంత్రి ఉండాలని మోడీ చూస్తుండు.

ఈ మీడియా సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి సభ్యులు రామ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్‌తో 10% రిజర్వేషన్ కల్పించిన బిజెపికే మా మద్దతు...

**రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు...**

**కరీంనగర్ మీడియా సమావేశంలో రెడ్డి సంఘం ప్రతినిధులు...**

**కరీంనగర్ వెలుతురు మే 03:** ఈడబ్ల్యూఎస్ తో అగ్రవర్ణాల పేదలకు 10% రిజర్వేషన్ అవకాశం కల్పించిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి కరీంనగర్ రెడ్డి సంఘం పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని రెడ్డి సంఘం ప్రతినిధులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, కాసర్ల మధుకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున కరీంనగర్ పట్టణంలోని స్థానిక ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10% ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు ఇచ్చిన గొప్ప ప్రధాని నరేంద్ర మోడీ నీ మళ్ళీ 3వ సారి ప్రధానిగా చూడాలి అంటే కేంద్రంలో బి.జె.పి / ఎన్.డి.ఏ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. పార్లమెంట్ స్థానాలలో బి.జె.పి అభ్యర్థులనే భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ గ అగ్రవర్ణాలలో కూడా నిరుపేదలు ఉన్నారని వారినీ గుర్తించి రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా విద్య, ఉద్యోగ అవకాశాలు చేకూరే విధంగా 10% ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఎంతో మంది అగ్రవర్ణ పేదలకు న్యాయం జరిగిందన్నారు.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సి.ఎం రేవంత్ రెడ్డి మొన్న కేంద్ర గృహ మంత్రి అమిత్ షా ఒక సభలో మాట్లాడిన దానినీ వక్రీకరించి రాజ్యాంగాన్ని సవరించి రిజర్వేషన్లు తొలగిస్తారని లేనిపోని అపోహాలు సృష్టించి ప్రజలను తప్పుదోవ



పట్టిస్తున్నారని దుయ్యబడ్డారు. ఈ విషయంలో సీ.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ఇకపై ఇలాంటి ప్రకటనలు చేయొద్దని హుందాతనంగా సి.ఎం స్థాయికీ తగ్గట్టు వ్యవరించాలని, కేవలం కొన్ని వర్గాల ఓట్ల కోసం సి.ఎం తపిస్తున్నారని, ఇలాంటి పద్ధతి మంచిది కాదన్నా రు. కేంద్ర కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల మెప్పు పొందాలని చూడడం కోసం ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడం దారుణం అని అన్నారు. ఇలాంటి ప్రకటనలు మానకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ఉన్న ప్రజలందరి భాగు కోసం నిరంతరం తప్పిస్తున్నారని, ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ఫలాలు అందాలని కుల మత భేదాలు లేకుండా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నీ ఇలా కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా లేనిపోని అబద్ధాలు మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని, ఇలాగైతే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ఆయా పార్టీలకు వచ్చే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని తెలియజేశారు. ప్రజలు ఎప్పుడో నిర్ణయించారనీ బి.జె.పి / ఎన్.డి.ఏ అభ్యర్థులను అన్ని స్థానాల్లో గెలిపించి తీరుతారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు కాసర్ల మధుకర్ రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, కాల్వ పూర్ణచందర్ రెడ్డి, కూర మైపాల్ రెడ్డి, న్యాలకొండ ప్రసన్న కుమార్ రెడ్డి ,వర్ణ పెద్దిరెడ్డి, దారం జగన్నాథరెడ్డి, కంకణాల రాంగోపాల్ రెడ్డి, నారెడ్డి నరసింహారెడ్డి, దాసరి రమణారెడ్డి, చోల్లేటి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతూల్ కుమార్ ఆంజన్ మృతి రైతంగా పోరాటాలకు తీరని లోటు

**బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్ వెలుతురు మే 03:** అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతూల్ కుమార్ ఆంజన్ అకాల మృతి రైతంగా పోరాటలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు.

శుక్రవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో అతూల్ కుమార్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షతులై క్షత్రియ కులంలో సంపన్న కుటుంబంలో పుట్టి అతూల్ కుమార్ చిన్న తనంలోనే విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడుగా పనిచేసి విద్యార్థి, యువజన రంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి సిపిఐ పార్టీలో జాతీయ నాయకత్వ స్థాయి వరకు ఎదిగి సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు.

అలాగే పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సంఘాలపై దృష్టి సారించి అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి గా పని చేస్తూ రైతుల సమస్యల పరిష్కారం కోసం, గిట్టుబాటు ధర అమలు కోసం, స్వామి నాతన్ సిఫారసుల అమలు కోసం దేశ వ్యాప్తంగా పోరాటాలు చేసి లక్షలాది మంది రైతులకు అండగా నిలిచారని అన్నారు.

కేంద్ర నరేంద్రమోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తెస్తే నల్ల



చట్టలకు వ్యతిరేకంగా రైతులను వారి పంట పొలాల్లో కూలీలుగా మార్చవద్దని ఢిల్లీ సరి హద్దుల్లో జరిగిన విరోచిత పోరాటంలో సంయుక్త కిసాన్ మోర్చగా ఏర్పడి రైతుచట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనిక్కి తీసుకోవడం లో క్రీయశీలక పాత్ర పోషించారని సృజన్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ నాయకులు ఎగుర్ల మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొమ్మిడి రామిరెడ్డి సంస్మరణ సభ

**కరీంనగర్, వెలుతురు, మే 03:** శుక్రవారం రోజున మార్బ్లెడ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కొమ్మిడి రామిరెడ్డి సంస్మరణ సభ ఏర్పాటు చేసారు. నగర బారాస అధ్యక్షులు చల్ల హరి శంకర్, 16వ డివిజన్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, మార్బ్లెడ్ అధ్యక్ష కార్యదర్శులు కల్వకుంట్ల ప్రమోద్ రావు, గిరిధర్ ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రతినిధులైన అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్, ఇతర ప్రతీనిదులు వాకర్ సభ్యులు పాల్గొని కీర్తిశేషులు రామ్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.




**ఎంసిసి ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ**

# నివేదికలు వెంటనే సమర్పించాలి

**మెదక్ జిల్లా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్**

**మెదక్, మే 03 వెలుతురు విలేఖరి:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్రమ నగదు, మద్యం జప్తు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాల్లో గమనించే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు మొదలగు నివేదికలను ప్రతిరోజు సకాలంలో సమర్పించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్నికల సమీకృత ఫిర్యాదులు పర్యవేక్షణ కేంద్రం ను, మీడియం సందీప్ ఎంసి ఎంసి మీడియా సెంటర్ ను, నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు తో కలిసి పరిశీలించారు.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం లో జీపీఎస్ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్, కంట్రోల్ రూం, సి - విజిల్, ఎంసీఎంసి, సోషల్ మీడియా విభాగాల పనితీరును ఈ సందర్భంగా ఈ డి యం సందీప్ నోడల్ ఆఫీసర్ రామచంద్ర రాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గారికి వివరించారు. ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం పనితీరు పట్ల రిటర్నింగ్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.

# మెదక్ పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ తూప్రాన్ మే 03 వెలుతురు విలేఖరి:** మెదక్ ఆర్డీవో కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ల సరళిని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వరులు, కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సరళిని ఎలాంటి పొరపాట్లు చెయ్యొద్దని, ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటర్ కి గుర్తింపు కార్డు ఉండాలని అన్నారు .

ఫారం 13ఏ, 13బి, 13సి లను సరిచూసుకోవాలని పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ గురించి, రాజకీయా పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందే సమాచారం ఇచ్చామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి తన విలువైన ఓటు వినియోగించాలని ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని , పోస్టల్ బ్యాలెట్ల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. ఇతర నియోజక వర్గం నుంచి వచ్చి మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నవారు IDOC, ఆర్డిఓ మెదక్ కేంద్రాలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి గడపగడపకు ఎన్నికల ప్రచారం

**జహీరాబాద్, 03 మే, వెలుతురు:** లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని రంజోల్ లో శుక్రవారం అభిషేక్ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. భారతదేశాన్ని విశ్వ గురువుగా చేసే సత్తా గలిగిన నాయకుడు నరేంద్ర మోడీ అని




ప్రపంచ దేశాలు సైతం భారత్ ని చూసి గర్వపడుతున్నారని, అలాంటి నాయకత్వం నరేంద్ర మోడీ బలపరిచిన జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ని గెలిపించాలని ప్రతి ఒక్కరికి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిషేక్ పాటిల్ తోపాటు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహాయ కార్యదర్శి సుధీర్ బండారి, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలెంకర్ సంతోష్, ఉపాధ్యక్షులు అప్పం శ్రావణ్, పూల సంతోష్, అర్చన శారుదా, ఉమారాణి, కుంచారం శోభారాణి, వి కుసుం, తడారి నారాయణ, నల్ల శ్రీనివాస్ రెడ్డి, రిషబ్, సీఎం శ్రీనివాస్, సాయి దుర్గేష్, బోడ రాజు, నరేష్, మోహన్, వెంకట్ సాయి, టేకూరి వెంకట్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వసతులతో ఎన్నికల నిర్వహణ సాఫీగా జరగాలి

**డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక.**

**రంగారెడ్డి జిల్లా, మే 3 (వెలుతురు):** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి జిఎంసి బాలయోగి స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను శుక్రవారం పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక. పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని



శేరిలింగంపల్లి నియోజకవర్గమునకు సంబంధించిన జిఎంసి బాలయోగి స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో శేరిలింగంపల్లి ఎఈఆర్ఓ రజినీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలోకి భారీ చేరికలు

**కంచనపల్లి గ్రామం నుంచి బిజెపి చేరిన సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు**

**బిజెపిలో చేరిన బంగ్లా సర్పంచ్ కరుణాకర్ మరియు 50 మంది వార్డు నెంబర్లు**

తుంగతుర్తి వెలుతురు మే 03:
తుంగతుర్తి నియోజకవర్గం, అడ్డగూడూరు మండలం, కంచనపల్లి గ్రామం నుంచి సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి 50 మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై శుక్రవారం రోజున భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు ప్రస్తుత బిజెపి తెలంగాణ ఎంపి అభ్యర్థి డాక్టర్ బూర



నర్సయ్య గౌడ్ గారి సమక్షంలో పార్టీలోకి చేరడం జరిగింది.
అలాగే నాగారం మండలం బంగ్లా సర్పంచ్ కరుణాకర్ గారు మరియు వార్డు నెంబర్లు 50 మందిని భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గారు పార్టీలోకి ఆహ్వానించారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందన సభ

దిల్ సుఖ్ నగర్ వెలుతురు మే 03:
పదవతరగతి ఫలితాల్లో కొత్తపేట శ్రీ చైతన్య విద్యార్థులు విజయ దుందుభి మోగించారు, 67 మంది విద్యార్థులలో 10/10 జిపిఏ ను 6 గురు విద్యార్థులు సాధించారని, 42 మంది విద్యార్థులు 9.0 జిపిఏ ఆ పైన మార్కులు సాధించారని దిల్ సుఖ్ నగర్ జోనల్ ఏజిఎం . సతీష్ గారు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో విద్యార్థులను అభినందిస్తూ పుష్ప గుచ్చాలను బహూకరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ, తల్లిదండ్రుల సహకారం వల్లనే ఈ విజయం సాధించ గలిగామని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ - రవీందర్ రెడ్డి, కో- ఆర్డినేటర్ జితేందర్,



పాఠశాల డీన్ రామశర్మ, సి.బ్యాచ్ ఇంచార్జ్ సోమయ్య, ప్రైమరీ ఇంచార్జి భాగ్యలక్ష్మి, ఏఓ. గుణశేఖర్, 10వ తరగతి ఇంచార్జ్ అపర్ణ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.శ్రీ చైతన్య విద్యార్థులకు అభినందన సభ

# రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్**

రాజేంద్రనగర్ (వెలుతురు):
60 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి పేదవానికి కాంగ్రెస్ జెండా అండగా నిలిచిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్ అన్నారు. చేవెళ్ళ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్, పరిధిలోని, ఎన్.పి.పి.టి.ఐ, బన్సిలాల్ నగర్, రాజక బస్తీలల్లో ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ



ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని 3 లక్ష మెజరీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దయానంద్, కోరని శ్యామ్,కోరని నరేందర్, పెండ్యాల శ్రీధర్,సిహెచ్ అమర్నాథ్,కే.ఎ. సదానంధం,మంద హరికుమార్, తొండుపల్లి అనంత, నర్సింహా,కుమార్, అంశమ్మ,ఝాన్సీ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**నవాబుపేట్ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్...**

**నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):
నవాబుపేట్ మండలంలోని అత్తాపూర్ .పూలపల్లి .నారెగూడ. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గడపగడప ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో నవాబు పేట్ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్ మేడిపల్లి వెంకటయ్య వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే





దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ... నవాబు పేట్ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్ అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య పలు గ్రామాలలో గడపగడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామనితెలిపారు. పదేళ్ల బీజేపీ బి ఆర్ ఎస్ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని వైస్ ఎంపీపీ బంద్ అయ్యా గౌడ్ విమర్శించారు. బీజేపీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, సంక్షేమమనే మాటే మరిచారని ఆరోపించారు.

# మోదీ గ్యారంటీ... ఈటల ష్యూరిటీ

**పోచారం మున్సిపాలిటీ ఇంచార్జీ నారపాక అశోక్**

పోచారం, వెలుతురు మే 03:
మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పోచారం మున్సిపల్ నారపల్లి మహాలక్ష్మి పురం కాలనీలలో బూత్ అద్యక్షులు జగదీశ్ గారి ఆధ్వర్యంలో మున్సిపల్ అద్యక్షులు సురేష్ నాయక్ గారి సమక్షంలో గడప గడపకు తిరుగుతు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ గారిని గెలిపించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోచారం మున్సిపాలిటీ ఇంచార్జీ నారపాక అశోక్ మాట్లాడుతూ ఈవిఎం పై ఉండె క్రమ సంఖ్య 2 వ నెంబరు కమలం గుర్తు ఉన్న మిటాను ప్రెస్ చెసి అత్యదిక మెజారిటీతో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి పెద్దలు ఈటల రాజేందర్ అన్న గారిని రెండు లక్షల ఓట్ల మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది.

పోచారం మున్సిపాలిటీ పరిధిలో అన్ని పార్టీల కంటే బీజేపీ పార్టీకి మంచి మెజారిటీ తీసుకురావాలని పార్లమెంట్ ఎన్నికలలో ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదం వాస్తవ రూపం దాల్చాలంటే ముఖ్యంగా బూత్ అధ్యక్షులు, నా సహచర మరియు తోటి కార్యకర్తలు అందరు 9 రోజులు మీ మీ బూత్ లోని ప్రతి ఇల్లును సందర్శించి ప్రతి ఒక్క ఓటరు తో మాట్లాడాలని, దేశంలో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాలను ఓటర్లతో పంచుకోవాలన్నారు, మోడీ గారి మరియు ఈటల రాజేందర్ గారి చరిష్మాతో పాటు భారతీయ జనతా పార్టీ ఓట్లు, సానుభూతి ఓట్లే కాకుండా, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ ఓటర్లను ఆకర్శించేందుకు బూత్ స్థాయిలో



మనం శాయశక్తులా ప్రయత్నం చేయాలన్నారు.

దేశం కోసం మోడీ గారు అవలంభిస్తున్నా విధానాల పట్ల ఆకర్షితులైన నాయకులు కార్యకర్తలు మోడీ గారి సానుభూతి పరులు అన్ని పార్టీలలోఉన్నారని, ప్రతి బూత్ లో ప్రజలతో పాటు, పార్టీలకు అతీతంగా ముఖ్యమైన నాయకులను, కార్యకర్తలందరిని కలిసేలా పార్టీ కార్యకర్తలందరూ విధిగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని తదనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవలసిందిగా చూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల్ ఎంపిపి, మేడ్చల్ అసెంబ్లీ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ నాయక్,



మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండె నరేష్, ఉపాధ్యక్షులు కడారి నర్సిహ్మ, కిసాన్ మోర్చ అధ్యక్షులు విరారెడ్డి, మహిళా మోర్చా అద్యక్షురాలు సరిత, స్థానిక బూత్ అద్యక్షులు పల్లె బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ గోంగళ్ళ బాలేష్, యువమోర్చ నాయకులు పసుపులేటి బాబు కూమార్, దండు శివ సాయి, వంశి,రిషి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

# డాక్టర్ అఫ్సర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పాలు పంపిణీ**

**మిత్రుల కోలాహలం మధ్య లింగారెడ్డి గార్డెన్స్‌లో కేక్ కట్ చేసి శాలువా కప్పి హ్యాపీ బర్త్ డే కానుకలు**

**ప్రసన్న ఆంజనేయ ఫంక్షన్ హాల్‌లో డాక్టర్ అఫ్సర్‌కు ఘన సన్మానం**

**జై హనుమాన్ రియలేస్టేట్ ఆఫీసులో మిత్రుల సందడి**

తూప్రాన్ వెలుతురు మే 03:
తన వైద్య వృత్తిలో నిరుపేదల పాలిట కన్పించే దైవంగా ఎంతో మంది అభాగ్యులకు ఆపన్న హస్తం అందించిన మనసున్న మహనీయుడు నిరుపేదల కష్ట సుఖాలు తెలిసిన మానవత్వం పరిమళించే గొప్ప తనము ప్రదర్శించే అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అఫ్సర్ 43వ జన్మదిన వేడుకలు ఘనంగా మిత్రుల కోలాహలం మధ్య కనీవినీ ఎరుగని విధంగా జరిగాయి. తూప్రాన్ మున్సిపల్ పరిధిలో లింగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో బర్త్డే వేడుకలు అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు







డాక్టర్ అఫ్సర్ భాయ్ 43వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన అప్సర్ ఆర్.ఎం.పి డాక్టర్‌గా ఎంతోమందికి సహాయ సహకారాలు తక్కువ ఫీజుతో ట్రీట్మెంట్ చేస్తూ తూప్రాన్ మండలంలో ఎంతోమందికి డాక్టర్గా సేవలందించిన డాక్టర్అప్సర్ బాయ్ ఫ్రెండ్స్ శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అదేవిధంగా తూప్రాన్ పట్టణ ప్రముఖులు హాజరై జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ అఫ్సర్ భాయ్ ను అభినందించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు, మాజీ సర్పంచ్ పోచయ్య, సీనియర్ జర్నలిస్ట్ జానకి రామ్ సిఆర్, కాంగ్రెస్ నాయకులు జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, మిత్రులు గుజ సత్యనారాయణ యాదవ్, గంగుమల్ల అచ్యుత్ రెడ్డి, కుమ్మరి రమేష్, బలరాం రెడ్డి, కిష్టారెడ్డి, గుజ మహేష్ యాదవ్, ఆకుల కుమార్, మంజు బేకరి నాగరాజుగౌడ్, గజం నాగరాజు, దొంతి యాదగిరి, ఐలయ్య యాదవ్, సిగ్గీ, రఘు పతి. బొల్లెబోయిన మహేష్ యాదవ్, గౌస్ భాయ్,ఖాదర్, సి.హెచ్.సతీష్, గడ్డం ప్రశాంత్ కుమార్, వెంకటోల్ల శివకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా నేను కష్టపడి పని చేస్తా.. పార్లమెంటుకి పంపించండి..

**భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి.**

నర్మెట్ట, తరిగొప్పుల వెలుతురు మే 03:
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నర్మెట్ట మరియు తరిగొప్పుల మండలాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రోడ్ షోలలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి.
2009లో మీరు ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో తెలంగాణ కోసం కొట్లాడి సోనియాగాంధీని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొచ్చిన మీ అందరి ఆశీర్వాదంతో తెలంగాణను కేసీఆర్ తెచ్చిండా...
కాంగ్రెస్ ఎంపీలు అందరం కలిసి కొట్లాడి తెచ్చుకున్నాం తెలంగాణ.. బంగారు తెలంగాణ పేరు చెప్పి లక్షల కోట్లు దోచుకున్న వ్యక్తి కేసీఆర్
10 ఏండ్ల నుంచి తెలంగాణను దోచుకుంటుంటే కేసీఆర్ ను ఏమీ చేయలేదు మోడీ... చూస్తూ ఊరుకున్నారు బిజెపి నేతలు తెలంగాణ సాధించుకున్న పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చింది.
నేను ఎంపీగా ఉన్నప్పుడు జనగామ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేశాను
జనగామ ప్రజలతో జన్మజన్మల అనుబంధం ఉన్నది నాకు
అధికార దుర్వినియోగంతో లక్షల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు కేసీఆర్
రాబోయే రోజులలో నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోని సాధ్యమవుతుంది
మునుగోడు జనగామ రెండు కళ్ళ లాంటివి నాకు
అభివృద్ధి అంటే మాటలో కాదు చేతల్లో చూపిస్తాము
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం.. ఆగస్టు 15లో రైతు రుణమాఫీ చేస్తాం
ఈ నెల 13 న జరిగే ఎన్నికలలో కిరణ్ కుమార్ రెడ్డికి బాజీ మెజార్టీ ఇచ్చి గెలిపించండి.
ఎంపి అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డి కామెంట్స్....
ఈ తొమ్మిది రోజులు కష్టపడి గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తల పైన ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక కార్యకర్తలను గుర్తించి టికెట్ ఇచ్చింది కాబట్టి



అసెంబ్లీ ఎన్నికల ముందు చేసినటువంటి వాగ్దానాలను నెరవేర్చే ప్రయత్నం చేస్తుంది మన ప్రభుత్వం
కానీ 150 రోజులు కాకముందుకే బిఆర్ఎస్ నాయకులు అగుతలేరు
కెసిఆర్ అసెంబ్లీకి రాలేదు.. బిడ్డ జైల్లో ఉంటే పరామర్శించలేదు కానీ
బస్సు ఎక్కి తిరుగుతుండు మల్ల ఓట్లు అడుగుతుండు కేసీఆర్
9 లక్షల కోట్లు అప్పు చేశాడు కానీ మన జీవితాలు బాగుపల్లె వాల్ల కుటుంబ సభ్యులే బాగుపడ్డారు
స్వాతంత్రం వచ్చిన తర్వాత 60 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన సాగింది బడుగు బలహీన వర్గాలను బ్యాలెన్స్ చేస్తూ పాలన కొనసాగించింది
పేద మధ్యతరగతి ప్రజల కోసం ఉపాధి హామీ పథకం తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం
దానిని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది
మన గ్రామాలలో దేవాలయాలు లేవా ఆంజనేయస్వామి దేవాలయాలు లేవా మనం దేవుళ్లను మొక్కుతలేమా ప్రజల మధ్య, కులాల మధ్య మతాల మధ్యల చిచ్చుపెట్టిస్తున్నారు బిజెపి నేతలు



బిఆర్ఎస్ ,బిజెపి దరిద్రపు పాలనను తరిమికొట్టాల్సిన అవసరం ఉంది ప్రజలారా
మీ బిడ్డగా నేను కష్టపడి పని చేస్తా ఈనెల 13న జరిగే ఎన్నికలలో బ్రహ్మాండమైన మెజారిటీతో పార్లమెంటుకి పంపించండి..

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజలింగం గౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు భవాని రెడ్డి, బాల లక్ష్మి రాష్ట్ర మహిళా నాయకురాలు వరలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు మడిగే ఇందిరా, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ నియోజక వర్గ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగాన్ని పెంచుతున్న మోడీ సర్కార్‌ను ఓడిద్దాం

**యువత తమ హక్కులకై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి**

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకర్**

సిద్దిపేట టౌన్, వెలుతురు మే 03:
మత ఛాందస విధానాలను వ్యతిరేకిస్తూ ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత పోరాటాలు నిర్వహిస్తూనే పాలకులపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) సిద్దిపేట జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ యువతకు చూచించారు శుక్రవారం రోజున ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవనం వద్ద ఏఐవైఎఫ్ పథకాన్ని అయన ఎగురవేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మత పోకడలను అనుసరిస్తూ దేశ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు ధ్వజమెత్తారు.ప్రస్తుతం నరేంద్రమోదీ ఆర్ఎస్ఎస్ విధానాలను దేశమంతటా వ్యాప్తి చేయడానికి నీచ కుయుక్తులు పన్నుతున్నాడని ఆరోపించారు దేశ గతిని మార్చే యువతకు ఉపాది అవకాశాలు కల్పించడంలో మోడీ పూర్తిగా విఫలమయ్యారని వారు అన్నారు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని వారు విమర్శించారు అందుకే మే 3వ తేదేన దేశ ప్రగతిని మార్చే ఎన్నికలు జరగనున్నాయని "భారత రాజ్యాంగాన్ని మారుస్తానంటూ దేశ మంతటా ప్రచారం చేస్తున్న దేశ ప్రధాని మోడీ - దేశ ఐక్యత సమగ్రాభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై ప్రచారం చేస్తున్న ఇండియా కూటమికి" మధ్య జరుగుతున్న ఎన్నికలని వారు అన్నారు నిరుద్యోగాన్ని పెంచి యువత కు ఉపాధి మార్గాలు చూపని మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించాలని అయన యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి సుధాకర్ మరియు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ప్రవీణ్ విశ్వష్ ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ ప్రజలను మోసగించడమే

## రాహుల్ రాయబరేలి నామినేషన్‌పై అన్నీరాజా

**తిరువనంతపురం,మే3(వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రెండోసారి లోక్‌సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంపై సిపిఐ నేత అన్నీరాజా అబ్యంతరం తెలిపారు. వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీ ప్రత్యర్థిగా అన్నీ రాజా పోటీ చేశారు. అక్కడ ఇప్పటికే పోలింగ్ ముగిసింది. ఈ క్రమంలో శుక్రవారం రాహుల్ రాయబరేలి నుంచి నామినేషన్ దాఖలు చేయడంపై తీవ్రంగా స్పందించారు. ఇది అన్యాయమన్నారు. ఈ ఎన్నికల్లో రెండో లోక్‌సభ స్థానంగా రాయ్‌బరేలీని రాహుల్ గాంధీ ఎంచుకుంటున్నారని.. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ప్రజలకు ముందే స్పష్టం చేసి ఉంటే బావుండేదని అన్నీ రాజా అభిప్రాయపడ్డారు. కనీసం చివరి నిమిషంలో ఈ విధంగా నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని వాయనాడ్ ప్రజలకు ఆ పార్టీ వివరణ ఇచ్చినా బావుండేదన్నారు. రెండుచోట్ల పోటీ చేస్తున్నప్పుడు వయనాడ్ ప్రజలకు ముందే ఎందుకు చెప్పలేదన్నారు. అయితే ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఈ రెండు లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తే.. ఈ రెండింటికి ఆయన రాజీనామా చేస్తారా? అని అన్నీ రాజా సందేహం వ్యక్తం చేశారు. అయితే ఇది సరైన నిర్ణయం కాదన్నారు. ఇది వారి నైతికతను ప్రశ్నిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# ఐఆర్‌సిటిసి దివ్య దక్షిణ యాత్ర

## మే 25 నుంచి 9 రోజుల టూర్

**హైదరాబాద్, మే 3 (వెలుతురు):** పర్యాటకులు, భక్తుల కోసం ప్రత్యేకించి మే 25 నుంచి 9 రోజుల పాటు భారత్ గౌరవ్ రైలు 'దివ్య దక్షిణ యాత్ర'కు బయలుదేరుతుందని ఐఆర్‌సీటీసీ [illegible] అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ప్రత్యేక రైలు యాత్రలో భాగంగా పర్యాటకులు, భక్తులు తిరువణ్ణామలై (అరుణాచలం), రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు క్షేత్రాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పర్యాటకులు సికింద్రాబాద్ స్టేషన్‌తో పాటు కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లలో దివ్యదక్షిణ యాత్ర రైలులో ఎక్కడానికి, దిగడానికి అవకాశం ఉంటుందన్నారు. రైలులోనే ఉదయం అల్పాహారం, కాఫీ లేదా టీ, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం అందించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 2న తిరిగి వచ్చే ఈ రైలులో ఒకొక్కరికీ సెకండ్ క్లాస్ ఏసీలో రూ.28,450, థర్డ్ క్లాస్ ఏసీ రూ.21,900లు, స్లీపర్‌లో రూ.14,250లుగా చార్జీ ఖరారు చేసినట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు ఐఆర్‌సీటీసీ (సౌత్ సెంట్రల్‌జోన్) సికింద్రాబాద్ మొబైల్ నంబర్ 92814 95845, 92814 95843, 97013 60647లలో సంప్రదించవచ్చని సూచించారు.




# ప్రపంచంలో దేశాన్ని అగ్ర భాగాన నిలపడమే మోదీ లక్ష్యం - కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమేన్నారు. దేశాన్ని



ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు.

### రంజిత్ రెడ్డి కుట్రలు ఎదుర్కొంటా..

తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుట్రలు మొదలు పెట్టారని ఆరోపించారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరు గల నలుగురు అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం యాదవుల ఆత్మీయ సమావేశం

**నంగునూర్ మండలం వెలుతురు మే03:**
నంగునూర్ మండలం గట్లమల్యాల అక్కేనపల్లి అరేపల్లి గ్రామలలో ఈ రోజు యాదవ కులస్థులు సమావేశం ఎర్పాటు చెయడం జరిగినది ఈ కార్యక్రమం ను ఉద్దేశించి యదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని చెప్పినారు వెంకట్రాంరెడ్డి గారిని గెలిపిస్తే రానున్న రోజుల్లో సిద్దిపేట ను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంటుందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు మరియు వెంకట్రాంరెడ్డి ఇద్దరు కలిసి అసెంబ్లీ



మరియు పార్లమెంటు లో మన తెలంగాణ వాదాన్ని మరియు మనకు రావాల్సిన నిధులకోసం ముందువరుసలో కొట్లాడుతారని చెప్పినారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం మండల నాయకులు మరియు అక్కెనపల్లి గట్లమల్యాల ఆరెపల్లి యాదవ కుల పెద్దలు అందరూ పాల్గొన్నారు.









# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రాజస్థాన్ హైకోర్టు అత్యవసర ఉత్తర్వులు..

**సంగారెడ్డి జిల్లా, వెలుతురు మే 03:**
అక్షయ తృతీయ పర్వదినానికి ముందు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రాజస్థాన్ హైకోర్టు అత్యవసర ఉత్తర్వులు జారీ చేసింది. ఇలాంటి చర్యకు మద్దతుగా ఎన్.జి.ఓ.లు దేశ వ్యాప్తంగా ర్యాలీలు చేసాయి.

బాల్య వివాహాలను అరికట్టడంలో సర్పంచ్‌లు విఫలమవుతున్నారు అని పంచాయితీలు మరియు సర్పంచ్‌లను బాధ్యులను చేస్తూ రాజస్థాన్ హైకోర్టు ఆదేశించింది. విషయం యొక్క తీవ్రత మరియు ఆవశ్యకతను పరిగణనలోకి తీసుకుని, రాజస్థాన్ హైకోర్టు చర్య తీసుకుంది. "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్" దాఖలు చేసిన పిఐఎల్‌పై కాగ్నిజెన్స్ మరియు ఆర్డర్ జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్.జి.ఓ.లు ఇప్పుడు ఇలాంటి చర్యలు తీసుకోవాలని వారి వారి రాష్ట్రాలలో డిమాండ్ చేస్తున్నాయి. రాజస్థాన్ హైకోర్టు అత్యవసరంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్రంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఇతర ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోంది.

దేశంలోని అన్ని రాష్ట్రాలతోపాటు తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో 'స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ '(స్కోప్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఆధ్వర్యంలో దాని వివిధ భాగస్వామి ఎన్.జి.ఓ.లతో పాటు పంకజ్ భండారీలతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది.

ఈ క్రమంలో అక్షయ తృతీయకు 10 రోజులు గడిచి పోయాయి. న్యాయమూర్తులు శుభా మెహతా, పంకజ్ భండారీలతో కూడిన డివిజన్ బెంచ్ కూడా ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్లు అందించిన మాస్క్‌ల జాబితాపై అధికారులు (హాక్స్




కన్ను) అప్రమత్తంగా ఉండాలి.

ఆఖ తీజ్‌లో జరిగిన/ జరగబోయే 54 బాల్య వివాహాలు కాగా, పిల్లల్లో 46 మంది వివాహాలు ఇంకా జరగలేదు, మిగిలినవి ఇప్పటికే జరిగాయి. హైకోర్టు 46 మంది పిల్లలకు షెడ్యూల్డ్ వివాహాలు జరిగేలా చూడాలని కూడా ఆదేశించింది.

ఘటనలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్న తరుణంలో ఈ ఉత్తర్వులు వెలువడుతున్నాయి.

ఉత్తర భారతదేశంలో అక్షయ తృతీయ సమయంలో ఇది వివాహాల సీజన్‌తో సమానంగా ఉంటుంది. దేశం, రాష్ట్ర



ప్రభుత్వం, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు అలాగే పనిచేస్తున్న ఎన్.జి.ఓ.లు అటువంటి వివాహాలను నిరోధించడానికి అట్టడుగు స్థాయి నుండి పోరాడుతున్నాయి. రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పు సంచలనాత్మకమైనది మరియు దూరదృష్టితో కూడుకున్నది.












ఇప్పుడు వారి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని అనుసరించాలని మరియు బాల్య వివాహాలు జరుగకుండా చూసుకోవాలని కోరుతున్నారు.

ఈ అక్షయ తృతీయ సందర్భంగా వివాహాలు ఎక్కువగా జరుగుతాయి. అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు కూడా ఎక్కువ జరుగుతున్నాయి.

బాల్య వివాహాలు నిరోధించడంలో విఫలమైతే పంచాయతీలు, సర్పంచ్‌లు (గ్రామపెద్దలు) బాధ్యత వహించాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశించింది. పిఐఎల్ దాఖలు చేసిన తర్వాత బాల్య వివాహాలను నిర్వహించకుండా నిరోధించండి అనే ఆర్డరు వచ్చింది.

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ మరియు ఇతర సంస్థలు అక్షర తృతీయ సమయంలో జరిగే వేల బాల్య వివాహాలను హైకోర్టు తక్షణ జోక్యంతో అరికట్టవచ్చునని కోరాయి.

"పిల్లలకు సంబంధించి బాల్య వివాహాల నిషేధ అధికారి నుండి నివేదికను తెప్పించి, అతని అధికార పరిధిలో జరిగిన వివాహాలు మరియు నిరోధించడంలో అతను చేసిన ప్రయత్నాలు పరిశీలించాలని న్యాయమూర్తులు శుభా మెహతా,

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ వ్యవస్థాపకుడు భువన్ రిభు మాట్లాడుతూ, "బాల్య వివాహాలు" అత్యంత ప్రమాదకరమైనవి. మన సమాజంలో సామాజికంగా ఆమోదయోగ్యం కాని మరియు క్రూరమైన నేరం. రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఒక సంచలనం. ఇది ఒక మైలురాయి. అలాంటి వివాహాలను నిరోధించే బాధ్యతను రాజస్థాన్ హైకోర్టు తీసుకుంది..

పంచాయితీలు మరియు సర్పంచ్‌లు, వారి భాగస్వామ్యం, అవగాహనతో మాత్రమే ఈ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా చర్య తీసుకుంటే పిల్లల రక్షణ కోసం ప్రవర్తన మార్పుకు దారి తీస్తుంది. బాల్య వివాహాలను అరికట్టేందుకు భారతదేశం తీసుకుంటున్న చర్యలు యావత్ ప్రపంచానికి ఒక గుణపాఠం. రాజస్థాన్ హైకోర్టు ఉత్తర్వులు ఈ దిశలో మరో ముఖ్యమైన ముందడుగుతో మార్గం చూపింది.

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ అనేది పిల్లలపై పని చేస్తున్న 120 ఎన్.జి.ఓ.ల దేశవ్యాప్త సంకీర్ణం. పిల్లల లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు మరియు పిల్లల అక్రమ రవాణా వంటి సమస్యల మీద పనిచేస్తున్నాయి. బాల్య వివాహాల

పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠంగా నిర్వహించాలని ఆదేశించిన మొదటి సందర్భం. తమ పరిధిలో జరిగే బాల్య వివాహాలకు సర్పంచ్‌లు బాధ్యత వహించాలి వంటి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ భాగస్వాములు, దేశవ్యాప్తంగా జిల్లా మేజిస్ట్రేట్‌లను దత్తత తీసుకోవాలని మేము కోరుతున్నాము.

ఇలాంటి చర్యలు, మా అట్టడుగు స్థాయి కార్యక్రమాల ద్వారా సంఘీభావాన్ని ప్రదర్శించాయి.

బాల్య వివాహాల సమస్యను పరిష్కరించడంలో ప్రమేయం కీలకం. ఈ కోర్టు తీర్పు స్థానిక నాయకులను బాధ్యులను చేయడం మరియు సంఘాలను కూడగట్టవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. మన పిల్లలను కాపాడండి. మేము మా ప్రయత్నాలు మరియు అవగాహన ప్రచారాలను కొనసాగిస్తున్నప్పుడు, ఇలాంటి న్యాయపరమైన జోక్యాలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాయి.

**స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్), సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.**

# బి బి పాటిల్ విజయాన్ని అంగీకరించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్

## తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు, భాజపా నేత ఆలూరి ఈశ్వర్ ప్రసాద్

**జహీరాబాద్, 03 మే , వెలుతురు :**
జహీరాబాద్ భాజపా ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ విజయాన్ని కాంగ్రెస్ నేత, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికలకు ముందే గుర్తించాడని తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు, భాజపా నేత ఆలూరి ఈశ్వర్ ప్రసాద్ శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బీబీ పాటిల్ కు మాతృభాష తెలుగు మాట్లాడడం సరిగ్గా రాదని, చులకన చేస్తూ మాట్లాడడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవమానం కలిగే విధంగా విమర్శలు చేయడం మదన్ మోహన్ తగదన్నారు. పాటిల్ కే కాదు యావత్తు తెలంగాణ ప్రజానీకానికే అవమాన పరచడం తగదని మదన్ మోహన్ రావుపై ఆలూరి మండిపడ్డారు. పాటిల్ కు తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, కన్నడం, ఆంగ్ల భాషల్లో సైతం అనర్గళంగా మాట్లాడే తత్వం ఆయనదన్నారు. జహీరాబాద్ ప్రాంతం కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు సమీపంగా ఉండడంతో స్థానిక ప్రజానీకానికి అర్థమయ్యేల పాటిల్ వివిధ భాషలో మాట్లాడు తారాన్నారు. 10 సంవత్సరాల పాటు ఎంపీగా కొనసాగిన పాటిల్ కేంద్ర ప్రభుత్వం



చొరవతో రూ: వేల కోట్లు వెచ్చించి జాతీయ రహదారుల నిర్మాణం, పట్టణ, మేజర్ గ్రామ పంచాయతీ, గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు, వీధి దీపాల ఏర్పాటు చేపట్టడం జరిగిందని ఆలూరి గుర్తు చేశారు. ఆలయాల అభివృద్ధి, మహా నేతల శిలా విగ్రహాల ఏర్పాటుకు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రోగులకు ఆర్థిక సాయం, తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో బీబీ పాటిల్ పై ఎంపీగా పోటీ చేసి ఓడి పోవడం తోనే విమర్శలు చేస్తున్నావని ఆలూరి ప్రశ్నించారు. బాధ్యతగల హోదాలో ఉండి చౌకబారు మాటలతో ప్రజలను మాయ చేయడం నీతరం కాదన్నారు. మీ పార్టీ అగ్రనేత సోనియాగాంధీకి ఎన్ని భాషలు వచ్చు ఒక్కసారి గుర్తించి ఇతరులపై బురదజల్లే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బీబీ పాటిల్ ఘన విజయం సాధిస్తున్నట్లు వారు ముందే గుర్తించి విజయాన్ని జీర్ణించు కోలేక విమర్శలు చేస్తున్నారని ఆలూరి పేర్కొన్నారు. మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి సొంత నియోజకవర్గంలోనే భాజపాకు భారీ మెజార్టీ అందించేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. అందుకే ఈ రకం మాటలు మాట్లాడుతున్నారని ఆలూరు ఈశ్వర్ మండిపడ్డారు.

# మాజీ ఏమ్మెల్యే కెఎస్.రత్నం సమక్షంలో కేశవపల్లి సర్పచ్ సుధాకరెడ్డి బీజేపీలో చేరిక

**వికారాబాద్ జిల్లా (ప్రతినిధి వెలుతురు న్యూస్ :**
నావాబు పెట్ మండల పరిది లోని కేశవ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పచ్ సుధాకర్ రెడ్డి బిఆర్ఎస్ నుంచి బీజేపీలో కలిశారు అయనమాట్లాతు గత 5సం. బి ఆర్ ఎస్ సర్పచ్ గా కొనసాగాను ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గ్రామనికి కొన్ని అభివృద్ధి పనులు చేయన్నదున ప్రస్తుతం బీజేపీ తో అభివృద్ధి చెందే దిశాగా నరేద్ర మోడీ పరిపాలన బీజేపీ తో అభివృద్ధి జరుగుతుంది తెలుసుకొని గ్రామంలోని సుమారు 60 మంది గ్రామ పెద్దలతో కలసీ అదే వీదాంగా యువకులా తో చేర్చించి



నిర్ణయం తీసుకొని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఐటి సెల్ కో కనివ్వనర్ శ్రీకాంత్ రెడ్డి మండల ఇంచార్జి సోమనాల్లా రామకృష్ణ రెడ్డి. దళిత మోర్చా అధ్యక్షులు గలయ్య. మండల ఉపాధ్యక్షులు సింగితం చెంద్రకాంత్ దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఏం ఆంజనేయులు. సీనియర్ నాయకులు కాంతి రాములు సర్పంచ్ సుధాకర్ రెడ్డి .కేశవ్ పల్లి బూత్ అధ్యక్షులు మల్ రెడ్డి .అలాగే బిజెపి నాయకులు సుభాష్ .శేఖర్ గౌడ్ .బందయ్య గౌడ్ .మహేందర్ రెడ్డి. సుభాష్ పాల్గొనడం జరిగింది.

# వీడియో కాన్ఫరెన్స్ వద్దు

**నేరుగా విచారణకు హాజరవుతా : కవిత**



న్యూఢిల్లీ,మే3(వెలుతురు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు. ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టుకు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

# ఫోన్‌ట్యాపింగ్ పేరుతో అసత్యప్రచారాలు

**లోక్‌సభ ఎన్నికల ముందు బద్నాం చేసే యత్నాలు**

**అడ్డుకోవాలంటూ హైకోర్టులో బిఆర్ఎస్ పిటిషన్**

హైదరాబాద్,మే3(వెలుతురు): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ కోసమే ఫోన్ ట్యాపింగ్ చేశామంటూ మాజీ పోలీసు అధికారి రాధాకిషన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలం నేపథ్యంలో శుక్రవారం ఆసక్తికర పరిణామం జరిగింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఎలక్షన్ కమిషన్‌కు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై ప్రచారం చేస్తున్న నేతలపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. పలు సందర్భాల్లో బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. తమ ఫిర్యాదుపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరారు. శుక్రవారం ఈ ఫిర్యాదుపై స్పందిస్తామని ఎలక్షన్




కమిషన్ కోర్టుకు తెలిపింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రణీత్‌కుమార్ అందించే వివరాలతో.. కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థులను, వారికి ఆర్థిక సాయం అందించేవారిని బెదిరించి లొంగదీసుకునేవారమని, సివిల్ తగాదాల్లో సెటిల్మెంట్లు చేసేవారమని, ఎన్నికల్లో వారి నగదు తరలింపును అడ్డుకునేవారమని చెప్పారు. బీఆర్ఎస్ డబ్బు రవాణాకు సహకరించేవారమని తెలిపారు. గత నెల 3 నుంచి 10వ తేదీ వరకు దర్యాప్తు అధికారులు రాధాకిషన్‌ను కస్టడీలోకి తీసుకుని, విచారించిన విషయం తెలిసిందే..! ఆ క్రమంలో గత నెల 9వ తేదీన సేకరించిన వాంగ్మూలంలో.. రాధాకిషన్ పలుమార్లు అప్పటి సీఎం కేసీఆర్ పేరును ప్రస్తావించారు. పెద్దాయన(కేసీఆర్)కు చిన్న విమర్శ ఎదురైనా చిరాకు పడేవారు. అందుకే.. ఎక్కడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు జరగకుండా అణచివేసేవాళ్లం అని వాంగ్మూలంలో రాధాకిషన్ పేర్కొన్నారు.

# అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు

**ఐదుగురికి కండిషన్ బెయిల్ మంజూరు**

హైదరాబాద్,మే3(వెలుతురు):
కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరు అయ్యింది. ఈకేసులో టీపీసీసీ సోషల్ మీడియా టీమ్ మెంబర్స్ పెండ్యాల వంశీకృష్ణ, మన్నె సతీష్, నవీన్, ఆస్మా తస్లీమ్, గీతలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ఈరోజు నాంపల్లి కోర్టులో హాజరుపర్చరగా.. వారికి కోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. పది వేల పూచీకత్తుతో బెయిల్ మంజూరు అయ్యింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నిందితులు ప్రతీ సోమ, శుక్ర వారాలు కేసు ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్స్ ముందు హాజరు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోనే మకాం వేశారు. హస్తిన పోలీసులు నిన్నటి నుంచి హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేయాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రాత్రంతా విచారించారు. ఫేక్ వీడియో కి సంబంధించిన కంప్యూటర్లు, హార్డిస్కులు, పెన్ డ్రైవ్‌ను హైదరాబాద్ పోలీసులు సీజ్ చేశారు.

## వామన్ రావు దంపతుల హత్యపై

# ఉన్నతస్థాయి విచారణ

**సుప్రీంలో పిటిషన్ వేసిన లాయర్ దంపతుల కొడుకు**

న్యూఢిల్లీ,మే3(వెలుతురు): తెలంగాణలో సంచలనం సృష్టించిన న్యాయవాదులు గట్టు వామన్ రావు దంపతుల హత్య వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. గట్టు వామనరావు దంపతుల హత్యపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని సుప్రీంకోర్టులో వామనరావు కొడుకు గట్టు కిషన్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంపై తాజాగా సీఐడీతో లేదా సీబీఐతో అయినా తిరిగి విచారణ జరిపించేందుకు తమకు అభ్యంతరం లేదని కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. ఈ





కేసులో నిందితులను కూడా ప్రతివాదులుగా చేర్చి వారికి కూడా నోటీసులు ఇవ్వాలని పిటీషనర్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం నిందితులంతా బెయిల్‌పై ఉన్నారని కోర్టుకు పిటీషనర్ తరపు న్యాయవాది తెలిపారు. వారి వాదనలు కూడా విన్న తర్వాతనే తదుపరి నిర్ణయం తీసుకుంటామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌వీఎన్ బట్టిల ధర్మాసనం స్పష్టం చేసింది. సీఐడీతో మరోసారి విచారణ జరిపించ డానికి అభ్యంతరం లేదన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనలను సుప్రీం ధర్మాసనం రికార్డు చేసింది. సీఐడీ లేదా సీబీఐతో విచారణ జరిపించే విషయంపై సమాధానం చెప్పాలని నిందితులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలలో మరికొన్ని డాక్యుమెంట్లు సీడీలు అందించేందుకు పిటీషనర్‌కు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కాగా.. 2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లారామగిరి మండలం కలవచర్లలో కారులో వెళ్తున్న లాయర్ వామనరావు, ఆయన సతీమణి నాగమణి నడిరోడ్డుపై కిరాతంగా హత్య చేసిన విషయం తెలిసిందే. కారులో వెళ్తున్న దంపతులను నడిరోడ్డుపై అడ్డగించి.. కారులోంచి న్యాయవాదిని బయటకు లాగి కత్తులు, గొడ్డళ్లతో విచక్షణారహితంగా నరికి చంపారు. కారులో ఉన్న ఆయన భార్యపైనా కత్తులతో దాడి చేసి ప్రాణాలు తీశారు. మంథని మండలం గుంజపడుగుకు చెందిన గట్టు వామనరావు, ఆయన భార్య నాగమణి హైకోర్టులో న్యాయవాదులుగా వ్యవహరించారు.

# కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకం

**కెసిఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం**

**సిఎం రేవంత్ దిగజారి మాట్లాడుతున్నారు**

**బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**

హైదరాబాద్,మే3(వెలుతురు):
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు. రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. కేసీఆర్ గతంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్‌కు ఎలాంటి గతి పట్టిందో అదే గతి రేవంత్ రెడ్డికి



పడుతుందని వ్యాఖ్యలు చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు కాదు... పాము గుడ్డు గుర్తు కాంగ్రెస్‌కు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయించాలంటూ సెటైర్ విసిరారు. ప్రధాని మోదీ గురించి మాట్లాడేందుకు కేటీఆర్‌కు సిగ్గు ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలవమన్న భయంతోనే సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ పోటీ చేయడం లేదని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అబద్దాలతో అడ్డదారులు తొక్కుతోందని లక్ష్మణ్ విమర్శించారు. లాగైనా గెలవాలని.. హస్తం నేతలు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లపై కావాలనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక అంబేద్కర్‌కు గౌరవం పెంచిందన్నారు. దళితులు, ఆదివాసీలకు అధికారం అందించిన ఘనత తమ పార్టీకే దక్కిందని చెప్పారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూటీ కావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

# కాళేశ్వరంతో పెద్దపల్లికి లాభం లేదు

**కమిషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు**

**కుటుంబానికి దోచిపెట్టిన ఘనుడు కెసిఆర్**

**పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ విమర్శలు**

ధర్మపురి,మే3(వెలుతురు):
కాళేశ్వరంతో పెద్దపల్లికి ఉపయోగం ఏమీ లేదని, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. ధర్మపురిలో జనజాతర సభలో మాట్లాడిన ఆయన.. పెద్దపల్లికి కాకా వెంకటస్వామి ఎంతో కృషి చేశారని చెప్పారు. కాకా హయాంలోనే పెద్దపల్లి సెగ్మెంట్‌అభివృద్ధి జరిగిందని అన్నారు. కాకా ప్రపోజ్ చేసిన ప్రాణహిత చేవెళ్లను కేసీఆర్ పక్కన పెట్టి.. కమిషన్ల కోసం కేసీఆర్ కాళేశ్వరం కట్టారని ఆరోపించారు. గోదావరి నీళ్లను మనకు దక్కకుండా చేశారు.. ఇక్కడి వాళ్లకు నీళ్లు లేకుండా మళ్లించుకుపోయారని విమర్శించారు. కాళేశ్వరంతో పెద్దపల్లికి ఉపయోగం ఏమీ లేదన్నారు. తాను సొంతంగా 500 మందికి ఉద్యోగాలిప్పించానని గడ్డం వంశీకృష్ణ చెప్పారు. కేంద్రం నుంచి తనకు 6 పేటెంట్లు లభించాయన్నారు. ఎంపీగా గెలిచి నియోజకవర్గానికి నిధులు తీసుకొస్తానని



చెప్పారు. పెద్దపల్లికి ప్రభుత్వ సంస్థలను తీసుకొచ్చే బాధ్యత తనదన్నారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేసి తీరుతామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేసీఆర్‌పై చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ విమర్శలు చేశారు. తెలంగాణ వచ్చాక కేవలం కేసీఆర్ ఫ్యామిలీ ఆస్తులు పెరిగాయని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని ఫైర్ అయ్యారు.

మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు చెంప దెబ్బ కొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ఉన్నప్పుడు గ్యాస్ ధర రూ. 460 ఉంటే మోదీ వచ్చాక రూ.12వందలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీఎం రేవంత్ రెడ్డి రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ లీడర్లపై ఒత్తిడి తేవడానికే ఈడి పని చేస్తుందని తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ రావడం వల్ల కొన్ని స్కీంలు ఆగిపోయాయని తెలిపారు. రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ గెలుస్తుందనే పీఎం మోదీ ఆపించారని చెప్పారు వివేక్ వెంకటస్వామి. ఎలక్షన్ అయిపోగానే ఖచ్చితంగా బ్యాంకర్లతో మాట్లాడి రుణమాఫీ చేస్తామని తెలిపారు. బీజేపీ రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజా సేవ చేయడానికే వంశీ వస్తున్నారని కాకాకు అండగా ఉన్నట్టే వంశీకి ఉండి గెలిపించాలని వివేక్ వెంకటస్వామి కోరారు.

# బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదు

**ఈ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి ఓటమే**

**ఓట్లేసినా లాభం లేదన్న తుమ్మల**

**ప్రధాని మోడీకి రెచ్చగొట్టే వ్యాఖ్యలు తగవని హితవు**

ఖమ్మం,మే3(వెలుతురు):
లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెజార్టీ పార్లమెంట్ స్థానాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ స్థాయి మరచి నిసిగ్గుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని విరుచుకు పడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 400 ఎంపీ సీట్లు గెలిచి రిజర్వేషన్ మార్చాలనే కుట్రకు మోదీ ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. అన్ని కులాలు, మతాలు అక్కున చేర్చుకునేలా ఇందిరాగాంధీ పాలన చేశారని కొనియాడారు. దేశంలో టెక్నాలజీ రంగంలో రాజీవ్ గాంధీ బాటలు వేశారన్నారు.

ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా దేశ ప్రగతి కోసం రాహుల్ గాంధీ ఉన్నతంగా నిలబడ్డారని తెలిపారు. ప్రపంచంలో భారత్ ఆర్థికంగా నిలబెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వాగ్దానాలు మోదీ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. విద్వేషాల పునాదుల మీద ఉత్తర భారతంపై ప్రేమ.. దక్షిణ భారతం పట్ల వివక్షగా మోదీ పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవినీతి కేసులు నుంచి బయట పడటం కోసం బీఆర్ఎస్ బీజేపీతో లాలూచీ పడుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డినీ



టచ్ చేయడానికి వీలు లేకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సుస్థిర పాలన కోసం పార్టీలో చేరిన ఖమ్మం మేయర్, కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత నేతలు ఐక్యంగా పని చేయాలని సూచించారు. ఖమ్మం రింగ్ రోడ్ పూర్తయితే ప్రగతి బాటలో నడుస్తోందని వివరించారు. కాంగ్రెస్ పాలనలో అరాచకం, భూ కబ్జాలు లేని ఖమ్మం కోసం పాటుపడదామని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులతో ఖమ్మం కార్పొరేషన్ మోడల్‌గా మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు.. ఆలోచించి ఓటు వేయండి

**ఉద్యోగుల గౌరవాన్ని కాపడేలా కౌన్సిలింగ్ విధానం**

**పనిభారం తగ్గించేలా ఉద్యోగాల నియామకం**

**ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసిన చంద్రబాబు నాయుడు**

అమరావతి,మే3(వెలుతురు):
ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. ఈ ఎన్నికల్లో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ లేఖ రాశారు. ఉద్యోగులు తమ పోస్టింగ్‌లు, బదిలీల కోసం రాజకీయ నాయకుల చుట్టూ తిరగకుండా, వారి గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్రంలో మొదటిసారిగా కౌన్సిలింగ్ విధానాన్ని టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించేందుకు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగ ఖాళీలను కూడా భర్తీ చేసిందని తెలిపారు. విద్యలో నాణ్యత పెంచేందుకు 11 డీఎస్సీల ద్వారా లక్షలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అంగన్‌వాడీ ఉద్యోగుల జీతాలను రూ.4,200 నుంచి రూ.10,500కు పెంచినట్లు వివరించారు. ఉద్యోగులకు పండుగ అడ్వాన్సు అందించి, ఉద్యోగ సంఘాల నాయకులతో స్నేహపూర్వక చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. అంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ రాష్ట్ర భవిష్యత్ కోసం కష్టపడి పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పరచకూడదని 2015 వేతన సవరణలో 43? ఫిట్‌మెంట్ ఇచ్చామని ఉద్ఘాటించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్ని అర్థిక ప్రయోజనాలను ఏనాడూ వెనుకాడకుండా సకాలంలో అందించిన విషయం మీ అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఎంతటి అర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రతి నెల 1వ తేదీన జీతాలు ఇవ్వడంలో ఏనాడూ వెనకాడలేదని అన్నారు. ‘నేడు గత 5 సంవత్సరాలుగా మీరు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, మీ ఇబ్బందులను నేను కళ్లారా చూశాను. నెలల తరబడి జీతాలు రాక, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యలు చేసుకున్న ఉద్యోగ కుటుంబాల



దీనగాథలు చూసి చలించిపోయాను. జీవితాంతం కష్టపడి దాచుకున్న డబ్బులు చేతికందక ఎందరో ఉద్యోగుల పిల్లల చదువులు, పెళ్లిళ్లు ఆగిపోవడం వంటి కన్నీటి గాథలు, మీ హక్కుల కోసం ఉద్యమించిన వారిపై పగబట్టి ఈ సైకో ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు చూసి సహించలేకపోయాను. వైసీపీ ప్రభుత్వం ఎఖీ కన్నా ఫిట్‌మెంట్ తగ్గించి ఉద్యోగుల చరిత్రలో ఎన్నడూలేని విధంగా రివర్స్ పీఆర్సీ ప్రకటించింది. పెన్షనర్లకు అదనపు క్వాంటం పెన్షన్ తగ్గించి వృద్ధుల జీవితాల్లో ఆనందాన్ని దూరం చేసింది. వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి.. ఆ హామీని తుంగలో తొక్కి ఉద్యోగులను మోసగించడమే కాకుండా వారి ఆత్మహత్యలకు కారణమైంది. విద్యారంగంలో జీవో నెం.117 తీసుకువచ్చి పాఠశాలల విలీనంతో ఉపాధ్యాయ పోస్టులు రద్దుచేసి, 12,600 పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చింది. తద్వారా విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యా ప్రమాణాల స్థాయిని దిగజార్చింది. పదవీ విరమణ ఉద్యోగులకు రావలసిన బకాయిలన్నింటినీ 2029లో చెల్లిస్తామని, పెన్షనర్లు ఎంతగానో వేచిచూసే గ్రాట్యూటీ అందుకోకుండా జీవో ఇచ్చింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశామంటూ వారిని గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అందించి, సకాలంలో జీతాలు, పెన్షన్లు, ఇతర అన్ని ఆర్థిక ప్రయోజనాలను చెల్లించే ఏర్పాటు చేస్తుంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను వైసీపీ నాయకులు అవమాన పరుస్తున్నారు. మేము అధికారంలోకి వచ్చాక వారి గౌరవాన్ని కాపాడుతాం. ఉద్యోగులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి స్నేహపూర్వక పరిస్థితులు నెలకొల్పుతాం. నేటి అప్రజాస్వామ్య, నియంతృత్వ పాలనతో గూండాయిజం, ఫ్యాక్షనిజంతో రాష్ట్రం మళ్లీ 30 ఏళ్లు వెనక్కివెళ్లిపోయింది. ఒక్క ఛాన్స్ నినాదాన్ని నమ్మినందుకు రాష్ట్ర భవిష్యత్ అంధకారమైంది. బ్రాండ్ ఇమేజ్ నాశనమైంది. రాష్ట్రం తీరని అప్పుల ఊబిలో కూరుకుపోయింది. మన అందరి కలలు సాకారం కావడానికి, రాబోయే తరాలకు మంచి భవిష్యత్ అందించడానికి, రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కలిసికట్టుగా పని చేద్దాం. ఎవరిది ప్రజాస్వామ్యం? ఎవరిది అప్రజాస్వామ్యం? ఎవరిది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం? ఎవరిది ఉద్యోగుల అణచివేత ప్రభుత్వం? భయం గుప్పిట్లో నుంచి బయటకు రండి! ఆలోచించండి ! చర్చించండి ! చైతన్య పరచండి! సరైన నిర్ణయం తీసుకోండి !!! ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించండి‘ అని చంద్రబాబు కోరారు.



## సారంగాపూర్ మండలంలో అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ముమ్మర ప్రచారం..

**సారంగాపూర్ వెలుతురు మే 03:**
సారంగాపూర్ మండలంలోని సాయినగర్, రాంసింగ్ తాండ,దుప్యాతాండ, ఆదివాసీగూడ గ్రామాలలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారితో కలిసి సుడిగాలి పర్యటన చేస్తూ ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ గారు.. గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు...కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి సారంగాపూర్ మండలం





నుండి అత్యధిక మెజారిటీ అందించి, గోడం నగేష్ గారి విజయంలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...





## మీ కుటుంబ సభ్యునిగా ఆదరించండి

# ప్రజాసేవలో తరిస్తా : వెంకటరామిరెడ్డి

**కొల్చారం, 3 మే 2024 (వెలుతురు న్యూస్):**
మీ కుటుంబ సభ్యునిగా ఆదరించాలని ప్రజా సేవలో తరిస్తానని బి ఆర్ ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. 100 కోట్ల నిదితో ట్రస్ట్ ఏర్పాటు చేసి నర్సాపూర్ నియోజక వర్గంలోని పేద విద్యార్థులకు చదువు అందించడంతోపాటు పెళ్లిళ్లకు ఉచితంగా ఫంక్షన్ హాల్‌లు అందజేస్తామన్నారు. ప్రజా జీవితంలో ఉండి కలెక్టర్‌గా పనిచేసి ఇక్కడ నియోజకవర్గ ప్రజలకు అనుభవం కలిగిన వ్యక్తిని అని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చే ఆదరణ చూసి కేసీఆర్ నాకు ఎంపీగా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఎంపీగా గెలిపిస్తే ప్రజా సేవకునిగా మీ ముందుకు వచ్చి తోడుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి అధికారులకు ప్రజలకు పరిచయం అనుభవం కలిగిన వ్యక్తిని అన్నారు. సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత కరెంటు లేదని, మిషన్ భగీరథ లేదని, కల్యాణ లక్ష్మి, తులం బంగారం లేదని, రెండు లక్షల రుణమాఫీ లేదని విమర్శించారు. తాను ఐదు సంవత్సరాల నుంచి నర్సాపూర్ గడ్డపై రాజకీయ అనుభవం కలిగి ఎవరికి భయపడకుండా ప్రజాసేవ చేస్తున్నానని పేర్కొన్నారు. కొల్చారం, నర్సాపూర్ అడ్డా టిఆర్ఎస్ గా మార్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు మోసపూరిత గ్యారెంటీలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈసారి రెట్టింపు మెజారిటీతో బిఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు కార్యకర్తలు భయపడకుండా బిఆర్ఎస్ పార్టీ వైపు ఓట్లు వేసి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఉంచాలన్నారు. ఎంతమంది నాయకులను ఇబ్బందులకు గురిచేసినా నర్సాపూర్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ బిజెపి వి బూటకపు మాటలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 7500, 500 బోనస్ తో పాటు రైతుబంధు 15000 ఎకరాకు ఇస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కి హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపాడు. ఇప్పటికే రైతులు వారి ధాన్యం కోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం నిలువ ఉందని, ఇది వరి ధాన్యం కోసే సమయం కాదు నాట్లు వేసే సమయం అని ప్రజలకు సూచించారు. రేవంత్ రెడ్డి యువకుడు చిన్న వయసు నేను కూడా నమ్మి 50 ఎకరాలలో వరి పంట వేసి మోసపోయానని తెలిపారు. అబద్ధం ఆడిన వారికి ఓటుతోనే సమాధానం చెప్పాలన్నారు. రైతు శ్రమకోర్చి పెట్టుబడి పెట్టించిన పంటకు సమయానికి కరెంటు లేక నీరు లేకపోవడంతో నష్టపోతాడు అన్న విషయం గుర్తించినప్పుడే నాయకుని లక్షణాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పుడే కరెంటు కోతలు , ట్రాన్స్ఫార్మర్ లు, మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతులను ఆదుకున్నాడని గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుని లబ్ది పొందారన్నారు. పరిపాలించే సత్తా లేకుంటే రాజకీయం చేయొద్దన్నారు. అబద్దాలకోరు రేవంత్ అని ఏది అమలు చేయక ఎందుకోసం పరిపాలిస్తున్నాడని గుర్తు చేశారు. ఉచిత బస్సులతో మహిళలకు గౌరవం పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరాలంటే మూడు లక్షల కోట్లు కావాలని ప్రజలకు సూచించారు. బిజెపి దేవుళ్ళ తో ప్రచారం, కాంగ్రెస్ కులంతో ప్రచారం చేస్తున్నాయని ప్రజలు సేవ చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అబద్ధాలు చెప్పే బిజెపి కాంగ్రెస్ నాయకులకు వార్తలు పెడితే మళ్లీ ప్రజల్లోకి రారని తెలిపారు. బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు, మాజీ డిసిసి చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, బాగా రెడ్డి, ముత్యం ప్రవీణ్ కుమార్, కరెంటు రాజా గౌడ్, ఎండుగుల కృష్ణ, సిహెచ్ కృష్ణ, శ్రీనివాసరెడ్డి, కొమ్ముల యాదగౌడ్, ఆరె రవీందర్, బైకరి శ్రీకాంత్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంచ పాండవులుగా కలిసి పనిచేస్తాం...

# అవకాశం ఇవ్వండి

**దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్...**

**దిలావర్‌పూర్ మండలం వెలుతురు మే 03:**
అదిలాబాద్ పార్లమెంట్ స్థానం గెలవగానే పార్లమెంట్ పరిధిలో నలుగురు ఎమ్మెల్యేలతో పాటు కలిసి పంచ పాండవులుగా మారి పార్లమెంట్ నియోజకవర్గ సమూల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ గారు.. దిలవార్ పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న వారు కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి అదిలాబాద్ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్రమోదీ గారికి బహుమతి



అందింద్దామని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరన్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, బీజేపీ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఏమైంది?

**దివ్యాంగులకు అండగా ఉంటాం...వారి పక్షాన పోరాడతా**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

**జోరుగా...హుషారుగా బీజేపీలో చేరికలు**

**బీజేపీలో చేరిన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల మండలాల నేతలు**

**బండి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, కుల సంఘాల అధ్యక్షులు, వార్డు మెంబర్లు**

**కరీంనగర్, కొత్తపల్లి , హుజూరాబాద్ వీణవంక, వేములవాడ కోనరావు పేట, చొప్పదండి, గంగాధర మండలాలు చెందిన నేతలు**



**కరీంనగర్, వెలుతురు మే 03:**
అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు నెలనెలా రూ. 6 పెన్షన్ ఇస్తానని ఎందుకు ఇవ్వలేని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కాంగ్రెస్ ను ప్రశ్నించారు. దివ్యాంగులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల శాతాన్ని 3 నుండి 4కి పెంచడమే కాకుండా విద్యలోనూ 2 శాతం రిజర్వేషన్లను అదనంగా పెంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు. శుక్రవారం రోజున దివ్యాంగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు, నాయకులు అంజన్ రెడ్డి,




జక్కం సంపత్, అంజయ్య, పర్వతాలు, శ్రీనివాస్ తదితరులు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ ను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన బండి సంజయ్ దివ్యాంగులకు అండగా ఉంటానని, వారి డిమాండ్లు నెరవేర్చదాకా పోరాడతానని హామీ ఇచ్చారు.

మరోవైపు పార్లమెంటు ఎన్నికల సమీపిస్తున్న వేళ కరీంనగర్ బీజేపీలో చేరికలు జోరు వేగవంతమైంది. శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల మండలాలు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీసహా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ కోశాధికారి, చొప్పదండి నాయకుడు గుర్రం ఆనందరెడ్డి తన అనుచరులతో కలిసి బీజేపీలో చారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు గాలి రవి యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యాదవ సంఘం నాయకులు ఈరోజు బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. పలువురు మాజీ సర్పంచుల, ఉప సర్పంచులు, కుల సంఘాల అధ్యక్షులు, వార్డు మెంబర్లు సైతం ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. కొత్తపల్లి మండలం బద్దేపల్లి గ్రామ మాజి ఉప సర్పంచ్ చరణ్ కుమార్, రిటైర్డ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి నరేందర్ రెడ్డి..నిజామాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ ముక్కం నంద గౌడ్, మామిడాలపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల రోజా రాములు, కాచిరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ టిఆర్ఎస్ బచ్చు లక్ష్మయ్య, మున్నూరు కా సంఘం అధ్యక్షుడు బచ్చు రమణ, వార్డు మెంబర్ చొల్లూరి శివ, మామిడిపల్లి విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు శ్రీనివాస్, కోనరావుపేట మండలానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్కరి నందగౌడ్, చింతల విశ్వనాథ్, దుగ్గ నరయ్యతో పాటు తదితర నేతలు తమ అనుచరులతో కలిసి ఎంపీ కార్యాలయానికి రాగా వారికి కాషాయ కండువా కప్పి సంజయ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కరీంనగర్ ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్, సీడ్స్ ఎంప్లాయిస్ నాయకులు తాట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఎన్.మహేశ్, రెడ్డి శ్రీనివాస్, ఎన్.రజినీకాంత్, గర్శకుర్తికి చెందిన నాగం భూమయ్య, పెద్ది అనిల్ ఆధ్వర్యంలో పలువురు సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. గంగాధర మండలం గట్టు భూత్కూర్ చెందిన ఉప సర్పంచ్ శైలజ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 20 మంది నాయకులు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. గంగాధర మండలం కాచిరెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కోల శ్రీనివాస్, బచ్చు లక్ష్మయ్య సహా 15 మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. బెజ్జంకి మండలం దేవక్కపల్లికి చెందిన గౌడ సంఘం నాయకులు తాళ్ల కనకయ్య, పి.తిరుపతి, మారుక రమేశ్ సహా 10 మంది నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చి బండి సంజయ్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. బద్దిపల్లి గ్రామానికి చెందిన 50 మంది నాయకులు ఈరోజు బీఆర్ఎస్ ను వీడి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరినీ సాదరంగా ఆహ్వానించిన బండి సంజయ్ కాషాయ కండువా కప్పారు. రాజపుష్ప డెయిరీ అధ్యక్షులు రాచమల్ల నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 30 మందికిపైగా నాయకులు సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన జాబితాలో ఉన్నారు..

# నేడు చౌటుప్పల్‌లో జరిగే బీజేవైఎం యువ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్

**వెలుతురు న్యూస్, నారాయణపూర్:**
భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మేళనాలకు యువమోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ పిలుపునిచ్చారు.మే 04 వ తేదీ శనివారం రోజున చౌటుప్పల్ శుభం గార్డెన్ లో జరిగే భువనగిరి పార్లమెంట్, భారతీయ జనతా యువ మోర్చా యువ సమ్మేళనం కార్యక్రమం గురించి శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేవైఎం



ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో యువత మేలుకోనీ దేశం కోసం మరో సారి మోదీని ప్రధాని చెయ్యాలని యువత సంకల్పం తీసుకొని బీజేపీని గెలించాలని అన్నారు.దేశంలోనీ ప్రతి పార్లమెంట్ స్థాయిలో యువ సమ్మేళనాలు నిర్వహించడం జరుతుతుందని అందులో భాగంగా చౌటుప్పల్ లో నిర్వహించనున్న కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని బీజేవైఎం యువ సమ్మేళనం విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను,ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి, కార్యదర్శి సిలువేరు రాజు,రాపర్తి నవనీత్, కోగురి గురునాథ్,వెలిజాల శ్రీకాంత్, పాలకూర సాయి, మరసానీ సాయి,పోలోజి వెంకటేష్,చింతల గణేష్,చిలివేరు సాయి బాబా, ఇటుకల అనిల్, గోల్లురి వెంకటేష్,పొట్ట యాదగిరి, నార్సింగ్ రమేష్,నూతి సైదులు,రసాల మదు,బద్దం కిరణ్,బద్దం మచ్చేందర్, బద్దం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యువతను గంజాయి మత్తుకు బానిసలు చేశారు

**ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం**

**వైకాపా ప్రభుత్వం తీరుపై మండిపడ్డ జనసేనాని**

ఏలూరు,మే3(వెలుతురు):
వైకాపా ప్రభుత్వం యువతను గంజాయి మత్తుకు బానిస చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భయపడకుండా బతకాలన్నదే తన కోరికన్న పవన్.. సమస్యల పరిష్కార బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. 'వైకాపా పాలనలో 112 మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయి. 430 కేసులు నమోదు చేశారు. మీడియాను కట్టడి చేసేందుకు జీవో నెంబర్ 1 తీసుకొచ్చారు. అసెంబ్లీలో చర్చ జరగకుండానే, భూములు దోచేసే చట్టం తీసుకొచ్చారు. మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా?90 రోజుల్లో రుజువు చేసుకోకపోతే దోచుకుంటారా? వంద గజాల భూమి ఉన్న వ్యక్తి కూడా న్యాయం కోసం హైకోర్టు తలుపు తట్టాలా?' అని పవన్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

## వృద్ధుల ప్రాణాలతో చెలగాటం

**పెన్షన్ కారణంగా ఇంకెంత మంది బలి**

**నెకోరకంగా వీధుల్లోకి ఈడ్చి చంపుతారా**

**మరోమారు ఘాటుగా విమర్శలు చేసిన షర్మిల**

కడప,మే3(వెలుతురు): రాష్ట్రంలో పింఛన్‌ల పేరుతో వృద్ధుల ప్రాణాలతో జగన్ ప్రభుత్వం చెలగాట మాటమాడుతోందని ఏపీపీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. వృద్ధులను ఒక్కో నెల ఒక్కోరకంగా వీధుల్లోకీడ్చి పొట్టన పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. వృద్ధుల ఉసురు కొట్టుకోవద్దని సీఎస్‌కు సూచిస్తున్నానన్నారు. వైసీపీ నవరత్నాలు నవ సందేహాలుగా మారాయని.. ఉద్యోగులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావని తెలిపారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఉద్యోగులకు ఫ్రీడమ్ ఇవ్వడంతో పాటు కలుపుకుపోయే వారని గుర్తుచేశారు. మరి అయన బిడ్డ జగన్ చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. బహిరంగంగా బొత్స లాంటి వారు బెదిరించడం ఏంటి అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారని.. వారి గొంతు నొక్కడం సరికాదన్నారు. ఓపీఎస్ కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. ఏ విషయం తీసుకున్నా ఇవ్వడం లేదని.. ఉద్యోగులను అన్ని విధాలా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఉద్యోగుల హెచ్‌ఆర్‌లోను కోత పెట్టారని విమర్శించారు. 12వ పీఆర్సీ కూడా అమలు చేయకుండా కోత పెట్టారన్నారు. ఉద్యోగులను అన్నివిధాలా జగన్ మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓపీఎస్‌ను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. మేనిపెస్టోకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రాష్టంలో 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. వైసీపీ పార్టీకి మేలు చేయాలని ఇంత ఘోరంగా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటూ పార్టీకి అనుకూలంగా పని చెయ్యడం సీఎస్‌కు తగదంటూ వ్యాఖ్యలు చేశారు. ఐఏఎస్ అధికారులను తమకు అనుకూలంగా వాడుకోవడం సరికాదని షర్మిల పేర్కొన్నారు.

## ఎపిలో మోడీ ప్రచార షెడ్యూల్ ఖరారు

**రాష్ట్రంలో రెండ్రోజుల పాటు ప్రచారం**


**బాబు, పవన్ కళ్యాణ్‌లతో కలసి ఎన్నికల ర్యాలీలు**

అమరావతి,మే3(వెలుతురు): ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని రెండు రోజుల పాటు రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు. ఈనెల 6, 8 తేదీలలో ప్రధాని మోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించ నున్నారు. ఈనెల 6వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వేమగిరి చేరుకుని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఎన్నికల సభలో పాల్గొంటారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు ప్రధాని వెళ్లనున్నారు. సాయంత్రం 5 :55 గంటలకు అనకాపల్లి చేరుకొని బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌కు మద్దతుగా మోదీ ప్రచారం చేస్తారు. ఈ సభలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రసంగించనున్నారు. అలాగే ఈనెల 8వ తేదీన బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతికి మోదీ చేరుకుంటారు. పీలేరు అసెంబ్లీ పరిధిలో కలికిరి సభ ప్రాంగణం వద్దకు మధ్యాహ్నం 3 గంటలకు రానున్న ప్రధాని.. రాజంపేట బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి, ఇతర అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. మోదీ సభళో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సభలో పాల్గొననున్నారు. 8న సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు మోదీ రానున్నారు. ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఎన్డీఏ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రోడ్ షోలో పాల్గొననున్నారు.

## ఎన్నికల వేళ వైఎస్ అవినాశ్‌కు ఊరట

**దస్తగిరి పిటిషన్ రద్దు చేసిన హైకోర్టు**

హైదరాబాద్,మే3(వెలుతురు):
వైఎస్ వివేకా హత్య కేసులో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డికి ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తున్నారని.. బెయిల్ రద్దు చేయాలని కోరారు. దస్తగిరి తరఫున జై భీమ్ రావ్ భారత పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్ రద్దు చేస్తూ.. అవినాష్ రెడ్డికి బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్నికల వేళ ఆయనకు భారీ ఊరట దక్కింది. అలాగే, ఇదే కేసులో అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఉదయ్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టేసింది. కాగా, వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దస్తగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



# పిఠాపురంలో వేడెక్కిన రాజకీయం

**ముద్రగడ వ్యాఖ్యలపై కూతురు అభ్యంతరం**

**పేరు మార్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్న వర్మ**

కాకినాడ,మే3(వెలుతురు):
సవాళ్లు ప్రతి సవాళ్లతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటెక్కాయి. పిఠాపురం నియోజకవర్గంలో నేతల మధ్య డైలాగ్ వార్ తీవ్రస్థాయికి చేరింది. వైసీపీ అభ్యర్థి వంగా గీతకు.. కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. వైసీపీలో చేరిన తర్వాత నోటికొచ్చి మాట్లాడుతూ.. ఆఖరికి జనసేన అధినేత, పిఠాపురం అభ్యర్థి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడంతో.. ఆయన కూతురు క్రాంతి రంగంలోకి దిగారు. అలా మాట్లాడటం సరికాదని సూచించారు. ఆ వెంటనే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ లైన్‌లోకి వచ్చారు. ముద్రగడ పద్మనాభంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ గెలవడని ముద్రగడ పద్మనాభం ఛాలెంజ్ చేశారు. ఒకవేళ పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానని ప్రకటించారు. ముద్రగడ పద్మనాభ రెడ్డిగా



మార్చుకుంటానని వివరించారు. ఆ అంశంపై వర్మ స్పందిస్తూ.. ఎన్నికల వరకు ఎందుకు ఇప్పుడే సిద్ధంగా ఉండు అని ప్రతి సవాల్ విసిరారు. 'పిఠాపురంలో పవన్ కల్యాణ్ భారీ మెజార్టీతో గెలవడం పక్కా. ముద్రగడ చెబితే పట్టుమని వంద ఓట్లు కూడా పడవు. పవన్ కల్యాణ్‌ను ఓడిస్తామని పగటి కలలు కంటున్నారు. వైసీపీలో ఎదుర్కొన్న అవమానాలను ముద్రగడ మరచిపోయినట్టున్నారు. పిఠాపురంలో పవన్ గెలవడం ఖాయం.. ఇంటి పేరు మార్చుకోవడానికి ముద్రగడ సిద్ధంగా ఉండాలి. ముద్రగడ కూతురే ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించింది. జగన్ మెప్పు కోసం పవన్‌ను తిట్టి ఎంతకాలం పబ్బం గడుపుతారు అని' వర్మ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తనపై కూతురు చేసిన వ్యాఖ్యలను ముద్రగడ ఖండించారు. కూటమి నేతలు కూతురి చేత విమర్శలు చేయించారని మండిపడ్డారు. పిఠాపురంలో కాపు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంది. పవన్ కల్యాణ్, ముద్రగడ ఇద్దరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. తెలుగుదేశం పార్టీ తరఫున వర్మ టికెట్ ఆశించారు. పొత్తులో భాగంగా జనసేనకు టికెట్ దక్కింది. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బరిలోకి దిగారు. అందుకే పిఠాపురం అసెంబ్లీ సీటుకు ప్రాధాన్యం ఏర్పడింది.

# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర

**మళ్లీ రంగంలోకి దిగిన చంద్రబాబు**

**కాంగ్రెస్ మాటున రాజకీయాలు**

**దేవుడిపై ఒట్లు పెట్టి రేవంత్ మోసం**

**కరీంనగర్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు**

హుస్నాబాద్,మే3(వెలుతురు):
ఆరు గ్యారంటీల్లో ఒకటే ఇచ్చి ఐదు అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని బాబు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేటలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాధారణంగా చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుందని.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయని వ్యాఖ్యానించారు. ఆ పార్టీకి శిక్ష పడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు గ్యారంటీల అమలుకు దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర సరకుల ధరల కొండెక్కాయి. పింఛన్లు రావడం లేదు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ పోయాయి. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. మీరు వినోద్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్‌కు ఏం చేశారు? భాజపా పదేళ్ల పాలనలో పప్పు, ఉప్పు ధరలు పెరిగాయి. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. ఆయన పాలనలో మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి. ప్రాజెక్టులు కట్టింది.. పనులు చేసింది మేమే. ప్రత్యేక ప్యాకేజ్ ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే కరెంటు మోటార్లు కాలుతున్నాయి. తండాలను పంచాయతీలు చేసింది.. లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చింది మేమే. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారు.. రేవంత్ చేసిందేమీ లేదు. అబద్దాలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇవి



తెలంగాణ భవిష్యత్, తలరాతను మార్చే ఎన్నికలని హరీశ్ రావు అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటే అమలుచేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్దిపేట జిల్లా అక్కంపేటలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్లు అయిందన్నారు. చెక్‌బౌన్స్ అయితే శిక్ష పడుతుంది.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. అందుకు కాంగ్రెస్‌కు శిక్ష పడాలని చెప్పారు. సీఎం రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. ఈ ఎన్నికల్లో వినోదన్నను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఆయన అభివృద్ధి సాధకుడు. గత ఐదేండ్లలో కరీంనగర్‌కు బండి సంజయ్ ఏం చేశాడు?, బీజేపీ పదేండ్ల పాలనలో ఉప్పు, పప్పు ధరలు పెరిగాయి.

తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష. సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ పాలనలో అమలయ్యాయి. కాంగ్రెస్ అడ్డుకున్నా పట్టుబట్టి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశాం. హస్తం పార్టీ వచ్చాక అంతా రివర్స్ అయింది. కరెంటు మీటర్లు కాలిపోతున్నయ్, రిపేరుకు రూ.10 వేలు ఖర్చవుతోంది.

గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చుండు. రేవంత్ చేసిందేమీ లేదు. గుంపు మేస్త్రీకి మాటలెక్కువ.. చేతలు తక్కువ. గుంపు మేస్త్రీ గూబ పలగాలంటే కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలి.' అని హరీశ్ రావు అన్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కూడా పాల్గొన్నారు.

# చంద్రబాబు మేనిఫెస్టోలో కానరని పెన్షన్

**బాబు మేనిఫెస్టోలతో మేజిక్ చేస్తాడు**

**వాటిని నమ్ముకుంటే అధోగతే**

**చంద్రబాబును నమ్మితే చంద్రముఖిని లేపినట్లే**

**ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో సిఎం జగన్ ప్రచారం**

ఒంగోలు/గుంటూరు,మే3(వెలుతురు):
ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలు మేనిఫెస్టో కూడా ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుతం చర్చంతా మేనిఫెస్టోలోని హామీల మీదనే జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న పథకాలకే నగదు పెంచి వైసీపీ మేనిఫెస్టో రూపొందించగా, సూపర్6 అంటూ జనాకర్షక పథకాలతో మేనిఫెస్టో రూపొందించారు చంద్రబాబు. ఈ క్రమంలో సీఎం జగన్ కూటమి మేనిఫెస్టో మీద ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పెన్షన్ హామీని మేనిఫెస్టో నుండి అప్పుడే ఎత్తేశారని, చంద్రబాబు మేనిఫెస్టో మాయలను నమ్మొద్దని అన్నారు. సూపర్6 పేరుతో మొదట మినీ మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబు, ఆ తర్వాత కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో పెన్షన్ హామీని 5వ పేజీకి షిఫ్ట్ చేశాడు. కాగా, నిన్న ఇచ్చిన ఒక పత్రికా ప్రకటనలో సూపర్6 హామీల్లో పెన్షన్ హామీ లేకపోవడాన్ని ఉద్దేశిస్తూ జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు మేనిఫెస్టో మాయలను నమ్మొద్దని, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు.ఒక్క నెల ఓపిక పడితే, మళ్ళీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని, పెన్షన్ మళ్ళీ ఇంటికే వస్తుందని జగన్ అన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపినట్టేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పల్నాడు జిల్లా పెదకూరపాడు క్రోసూరు సెంటర్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ చంద్రబాబు మూడు సార్లు సీఎంగా పనిచేశారని చెప్పుకుంటూరు.. చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచైనా గుర్తొస్తుందా? అంటూ ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ చూడని పాలనను 59 నెలల్లో చూశారు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్ని కొనసాగింపు. అదే చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికి ముగింపే. విశ్వసనీయతకు మరోసారి ఓటేసేందుకు మీరంతా సిద్ధమా?. గతంలో లేని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్కా చె÷-లలెమ్మల పేరుపై రిజిస్ట్రేషన్ చేశాం. ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చా. మీ ఓటు ఐదేళ్ల భవిష్యత్తు అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2014లో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా?. పిల్లల చేతుల్లో ట్యాబులు ఎప్పుడైనా మీరు చూశారా?. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి, దీవెన, ఆసరా, చేయూత,



కాపునేస్తం లాంటి పథకాలు చూశారా?. గతంలో మేనిఫెస్టో పేరుతో ఎలా మోసం చేశారో అందరూ చూశారు 2014లో మేనిఫెస్టోను నమ్మి కూటమికి ఓటు వేశారు?. ఒక్కరికైనా రైతు రుణమాఫీ చేశారా?. అర్హులైనవారికి పక్కా ఇళ్లు అన్నారు.. ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చారా?. సింగపూర్ మించి అభివృద్ధి చేస్తానని అన్నారు.. జరిగిందా?. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా?' అంటూ చంద్రబాబును సీఎం జగన్ నిలదీశారు. జరగబోయే ఈ ఎన్నికలు మీరు వేసే ఓటు మీ ఇంటింటి భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయిస్తుంది. సాధ్యం కాని హామీలతో బాబు ఇచ్చిన మేనిఫెస్టోకు అర్థం ప్రజలను మోసం చేయడమే. చంద్రముఖి నిద్ర లేస్తే గతంలోలాగే మీ రక్తం తాగేందుకు ఇంటింటికీ వస్తుంది.

బాబు మోసాలను ఓడించడానికి, పేదలను గెలపించడానికి, విలువలు, విశ్వసనీయతకు ఓటు వేయడానికి మీరంతా సిద్ధమేనా?. మీరు జగన్‌ను నమ్మి అధికారం ఇచ్చినందువల్ల గత ఐదేళ్లలో ప్రతి ఒక్క రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తేగలిగాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2,31,000 ప్రభుత్వ ఉద్యోగాలు 59 నెలల కాలంలోనే ఇచ్చాం. అక్కచెల్లెమ్మలకు 31 లక్షల ఇళ్ల పట్టాలు, 21 లక్షల ఇళ్ల నిర్మాణం ఈ 59 నెలల్లోనే జరుగుతోంది. మేనిఫెస్టోకు విశ్వసనీయత తెచ్చి 99? అమలు జరిగింది ఈ పాలనలోనే. ప్రభుత్వ బడులు మారాయి, పిల్లల చదువులు మారాయి. లంచాలు లేని వివక్షలేని ఇంటివద్దకే పాలన, పెన్షన్, పౌరసేవలు, పథకాలు గతంలో ఎప్పుడూ లేవు' అని సీఎం జగన్ వివరించారు. ఒక్క నెల ఓపిక పట్టండి.. మీ బిడ్డ ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం పెడతా.. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికే వచ్చి పెన్షన్ ఇస్తారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ప్రకాశం జిల్లా కనిగిరి బహిరంగ సభలో మాట్లాడుతూ, ఈ ఎన్నికలు.. ఐదేళ్ల భవిష్యత్.. జగన్‌కు ఓటేస్తే.. పథకాలు కొనసాగింపు పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలకు ముగింపేనన్నారు. రూ.వెయ్యి పెన్షన్‌ను రూ.3వేలు చేసింది మీ బిడ్డ జగన్. 39 లక్షల మందికి మాత్రమే బాబు పెన్షన్ ఇచ్చాడు.. మీ బిడ్డ జగన్.. 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాడు. లంచాలు, వివక్ష లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తున్నాం. చంద్రబాబు పాపిష్టి కళ్లు అవ్వాతాతలపై పడ్డాయి. నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పెన్షన్ అడ్డుకున్నాడు. బాబు హయాంలో పెన్షన్ల కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సివచ్చేది. చంద్రబాబు చేసిన పనివల్లే అవ్వాతాతలు ఎండలో బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు.. ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా పెన్షన్లు ఇచ్చాం. అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ పంపించాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. పెన్షన్ల విషయంలో అవ్వాతాతలకు అన్యాయం జరిగింది. ఆ నెపాన్ని కూడా దుర్మార్గ చంద్రబాబు మనపై నెడుతున్నాడు. పెన్షన్ల విషయంలో రాజకీయం జరుగుతోంది. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. పెంచిన అమ్మ ఒడి. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. కాపునేస్తం, ఈబీసీ నేస్తం. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. రైతు భరోసా, సున్నావడ్డీ. చంద్రబాబు చేసేవన్నీ మాయలు, కుట్రలు. అప్పుడే సూపర్ సిక్స్‌లో పెన్షన్ హామీని ఎత్తేశాడు.

చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్ర లేపడమే.. లకలకా లకలకా అంటూ పసుపుపతి రక్తం తాగుతాడు అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.

# ఎక్సైజ్ ఎస్ఐ అనుమానాస్పద మృతి : దర్యాప్తు చేపట్టిన పోలీసులు

రాజన్నసిరిసిల్ల,మే3(వెలుతురు):
ఎక్సైజ్ ఎస్ఐ అనుమానాస్పదంగా చెందిన సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లాకు చెందిన కాళి ప్రసాద్ (58) అనే ఎక్సైజ్ ఎస్ఐ ఎల్లారెడ్డిపేటకు బదిలీపై ఫిబ్రవరి నెలలో వచ్చారు. ఎల్లారెడ్డిపేటలో రూమ్ అద్దెకు తీసుకొని నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అద్దె ఇంట్లో విగతజీవిగా పడి ఉండ దంతో ఇంటి యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రసాద్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు సమాచారం. ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి పరిశీలిస్తున్నారు. ఎవరైనా హత్య చేశారా? లేక గుండె పోటుతో చనిపోయాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చిన తరువాత నిజాలు బయటకు వస్తాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com